తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక :294 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఫిబ్రవరి 01, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- సమావేశాలకు ప్రతిపక్షాలు సహకరించాలి
- మీడియాతో ప్రధాని మోడీ ఆకాంక్ష




## దేశ ప్రజల ఆకాంక్షలు
# నెరవేర్చేలా బడ్జెట్

**న్యూఢిల్లీ, జనవరి 31(తెలుగు వెలుగు):** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు. పార్లమెంటు సమా వేశాలు ప్రారంభం అయిన సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగించారు. ఈ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంటు వెలుపల ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు' మోడీ చెప్పారు. కొత్త విధానాలైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కీలక బిల్లులను ప్రవేశపెట్ట నున్నట్లు మోడీ తెలిప్పారు.

వివరాలు 2లో

## చెల్లని వేయినోటు
# కెసిఆర్



- తెలంగాణను అప్పులకుప్పగా చేసిన ఘనుడు
- పదేళ్లలో 7లక్షల కోట్లు అప్పు చేసి.. ధనిక రాష్ట్రమని అబద్దాలు
- ఫామ్‌హౌజ్ జీవితంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి
- ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్దం
- అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతా..ఎవరేం చేశారో తేలుద్దాం
- టిక్‌టాక్ లైకులతో సంబరపడిపోతున్న కెసిఆర్
- మొగిలిగిద్ద సభలో నిప్పులు చెరిగిన సిఎం రేవంత్

**రంగారెడ్డి, జనవరి 31(తెలుగు వెలుగు):** ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయి రూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేడు...గంభీరంగా గమనిస్తున్నారట..ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు...అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ.18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం

వివరాలు 2లో

## తాను కొడితే
# మామూలుగా ఉండదు

- గట్టిగా కొట్టడం తనకు అలవాటు
- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా
- అప్పడే కరెంట్ కోతలు..నీటి సమస్యలు
- ప్రాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారు
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల భేటీలో కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు

**గజ్వేల్, జనవరి 31(తెలుగు వెలుగు):** తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలోబీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు.



ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

వివరాలు 2లో



## ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తే కఠిన చర్యలు : సజ్జనార్

**హైదరాబాద్, జనవరి 31(తెలుగు వెలుగు):**విదేశీ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ తదితర యాప్‌లకు ప్రచారం చేస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు. రాష్ట్రంలో వీటిపై నిషేధం ఉన్నా.. అవేవీ పట్టనట్లుగా సోషల్ మీడియాలో డబ్బులకు కక్కుర్తిపడి ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్లు చెప్పడంతో గ్యాంబ్లింగ్ కు అలవాటైన వేలాది మంది యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విదేశీ ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరికలు చేసింది. మీ ఇన్‌ఫ్లూయెన్స్‌తో

వివరాలు 2లో

## ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్, జనవరి 31(తెలుగు వెలుగు):** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైసెలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు

వివరాలు 2లో




## ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టొద్దు: మంత్రి బండి సంజయ్

## గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి







## గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రి

- అట్టహాసంగా సిఎం రేవంత్ శంకుస్థాపన

**హైదరాబాద్,31(తెలుగు వెలుగు):** గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భూమిపూజ చేసారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,ఎం ఎల్ ఏ దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రి...2 వేల పడకల సామర్థ్యం తో ఆస్పత్రి నిర్మాణం ..కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నేలా నిర్మాణం చేపడతారు.

## కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి
# అసెంబ్లీకి రావాలి

- పిట్టలదొర మాటలు కట్టిపెట్టి ప్రజల్లో తిరగాలి
- సమస్యలు తెలుసుకుని మాట్లాడితే సమాధానం చెబుతాం
- కెసిఆర్ గంభీర వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, 31(తెలుగు వెలుగు):** కేసీఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నామని మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఫామ్ హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా.. లేక అసెంబ్లీకి వస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీకి రాకుండా ఎక్కడికి పోతాడో చూద్దామని అన్నారు. అసెంబ్లీకి వస్తే అప్పుడు మాట్లాడతామని అన్నారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ ఏడాది కాలంలో నల్గొండ, కరీంనగర్ బీఆర్ఎస్ సభల్లో కూడా.. ఈరోజు మాదిరిగానే గంభీర ప్రకటనలే చేశారు. ఆ తర్వాత ఏమయ్యారో అందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ ముఖం చూడని వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, తానున్నానని చెప్పుకోవడానికి తుపాకీ రాముడిలా, పిట్టల దొర మాదిరి మాట్లాడుతున్నారని

వివరాలు 2లో

# ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తే కఠిన చర్యలు : సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి)

గ్యాంబ్లింగ్‌కు అమాయకుల జీవితాలు బలి చేయొద్దని హెచ్చరించింది. కేంద్ర ఆదేశాలను టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తాజాగా ట్వీట్ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూ యెన్సర్లపై కేంద్ర ప్రభుత్వం గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. యువతను ఆన్‌లైన్ పందేలు, జూదం వైపు పురిగొల్పితే వినియోగదారుల రక్షణ చట్టం–2019, ఐటీ చట్టం– 2000 సెక్షన్ 79 ప్రకారం నేరమని హెచ్చరించింది అని సజ్జనార్ పేర్కొన్నారు. అయినా కొంత మంది ఇన్‌ఫ్లూయెన్సర్లు తమ స్వలాభం కోసం ఇష్టారీతిన ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తుపెట్టుకోండి మీరంతా శిక్షార్హులు. మాకు లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు.. మేం ఏం చేసిన నడుస్తుందని అనుకుంటే పొరపాటే. సమాజ శ్రేమస్సును దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేయడం ఆపం డి. స్వార్థానికి పోయి అమాయకుల ప్రాణాలకు బాధ్యులు కాకం డిఅని సజ్జనార్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు తేల్చి చెప్పారు.

## వాషింగ్టన్ డిసి విమాన ప్రమాదం

**- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, జనవరి 31(తెలుగు వెలుగు):** అమెరికాలోని వాషింగ్టన్ డీసీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగిన ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీకొని, నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో 67 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 'వాషింగ్టన్ డీసీలో జరిగిన ఘోర ప్రమాదంలో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం నన్ను ఎంతో బాధించింది. మృతులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా. అమెరికా ప్రజలకు సంఘీభావంగా నిలబడతాం' అని మోదీ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరిన పీఎస్‌ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం వాషింగ్టన్ (చిజీబరతినిణబినీని) సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమైంది. ఈక్రమంలోనే రక్షణశాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్–60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉండగా.. హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు. ఈ ఘటనలో వీరంతా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు.

# రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 31(తెలుగు వెలుగు):** పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. పార్లమెంట్ వెలుపల రాష్ట్రపతి ప్రసంగంపై అభిప్రాయం చెప్పాలని మీడియా సోనియాను కోరగా అందుకు ప్రతిస్పందన 'పూర్ థింగ్. ప్రసంగం చివరికి వచ్చే వరకు రాష్ట్రపతి బాగా అలసిపోయారు' అని వ్యాఖ్యానించారు. సోనియా వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. ఆమె క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.అదే సమయంలో రాహుల్ గాంధీ వెంటనే జోక్యం చేసుకుని 'బోరింగ్, నో కామెంట్స్, చెప్పిందే పదేపదే చెప్పారు' అన్నారు. కాగా బిజెపి అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి. నడ్డా దీనిపై ప్రతిస్పందిస్తూ 'రాజ్యాంగపు అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిపై ఇలాంటి అవమానకర వ్యాఖ్య చేయడం ఆక్షేపణీయం' అన్నారు. ఎఐసిసి చీఫ్ ఖర్గే స్పందిస్తూ సోనియా వ్యాఖ్యలను బిజెపి, ఆ పార్టీ అనుకూల మీడియా వక్రీకరించిందని తిప్పికొట్టారు.

## దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోడీ విజ్ఞప్తి చేశారు. జనవరి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 16 బిల్లులను ప్రవేశపెట్టాలని చూస్తోంది. వీటిల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుతోపాటు పలు బిల్లులను ప్రభుత్వం పెట్టనుంది. బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని భరోసా ఇచ్చారు. అలాగే పదేళ్ల కాలంలో పార్లమెంట్ సెషన్‌కు ముందు ఈసారే విదేశీ జోక్యం కనిపించలేదని విపక్షాలకు చురకలు అంటించారు.'పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలి. ఈ వార్షిక పద్దు ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుంది. భారత్ అభివృద్ధి లక్ష్యంతో మిషన్ మోడ్‌లో ముందుకెళ్తున్నాం. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నాం. కొత్త విధానాల పైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. పార్లమెంటులో చరిత్రాత్మక బిల్లులు ప్రవేశపెడుతున్నాం. పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరుగుతుందని, ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నాను' అని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు.

# చెల్లని వేయినోటు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెబుతారని నమ్ముతుంటే, ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజం చెప్పాలి. అసెంబ్లీకి రమ్మని, రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు.ఆయన గంభీరంగా చూస్తున్నడట.. ఎవరిని చూస్తున్నావ్? అచ్చోసిన ఆబోతుల్లా కొడుకు, అల్లుడిని ఊరిమీదకు వదిలిండు. జహంగీర్ పీర్ దర్గాకు, వేములవాడ రాజన్నకు నిధులు ఇస్తానని మోసం చేసినవ్.. పాలమూరును ఎరవేసి ఎండబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. మాప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ జరిగింది, రైతు భరోసానూ ఇస్తున్నం.. మార్చి 31 లోగా రూ.10 వేల కోట్లు రైతు భరోసా వేస్తాం.. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం.. మొదటి ఏడాదిలోనే 55142 ఉద్యోగ నియామకాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. నీ నాయకత్వంపై నీకు నమ్మకం ఉంటే అసెంబ్లీకి రా.. కొడితే బలంగా కొట్టడం సంగతి పక్కకు పెడితే సరిగ్గా నిలబడటం నేర్చుకో.. ట్విట్టర్‌లో ఈయనకు లైకులు ఎక్కువ వచ్చాయని చెప్పుకుంటుండు.. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన సోషల్ మీడియాలో లైకులు వచ్చాయని చెప్పుకుంటుండు అంటే ఆయన మానసిక స్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి.. కేసీఆర్ ముందు నీ కొడుకును, అల్లుడిని దారిలో పెట్టుకో.. బీసీ కులగణన, మాదిగ వర్గీకరణపై ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ పెడుతున్నాం.. పొంకనాలు కొట్టుడు కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రా మాట్లాడుకుందాం.. ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ కు ప్రజలతో బంధం తెగిపోయింది.. కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి నోటు.. కేసీఆర్ మమ్మల్ని అభినందించడానికి నీకు మనసు రాకపోతేఫామ్‌హౌస్‌లోనే పడుకో' అని సీఎం వ్యాఖ్యానించారు.

# తాను కొడితే మామూలుగా ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్‌ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్‌ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు. 'రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగినట్లైంది. తెలంగాణకు ఇదో మంచి గుణపాఠం. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారు. రైతు భరోసా ఇస్తారో.. లేదో. ఇచ్చినా కూడా మోసమే.. ఎన్నికల కోసమే ఇస్తారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెడితే.. భారాస ప్రభుత్వం కావాలని ఓట్లు వేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. ఫాం హౌస్... ఫాం హౌస్ అని అంటారు. ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయి? కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వుకోమందాం. కచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమే. అందులో అనుమానం ఏమీ లేదు' అని కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హరీస్ రావు, ఎమ్మెల్యేలు సునీతా మహేందర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎద్దేవా చేశారు.13 నెలల పాటు ఫామ్ హౌస్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదన్నారు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలని చెప్పారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని అన్నారు. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదని.. ఫామ్ హౌస్ దాటలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా రాలేదని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజల్లోకి రాలేదని చెప్పారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని విమర్శించారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ కు ఓటేశారని కేసీఆర్ వ్యాఖ్యలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలన్నా.. ప్రజాతీర్పు అన్నా కేసీఆర్‌కు ఏనాడూ గౌరవం లేదని చెప్పారు. పదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు ఓడిపోయిన తర్వాత ఈ రోజు వరకు కూడా కనీసం కృతజ్ఞత తెలపలేదని చెప్పారు. ప్రజాతీర్పును శిరసావహిస్తున్నామని కూడా ప్రకటించలేదని మండిపడ్డారు. 'ప్రజలు ఏదో నమ్మి ఓటేశారని అంటున్నావు. వాస్తవాలు గ్రహించి నీ గడీల పాలన వద్దనుకుని ప్రజలు నిన్ను నీ కుటుంబాన్ని ఛీత్కరించారు. పథకాలు అమలు కాలేదని ఫామ్ హౌజ్‌లో కూర్చొని మాట్లాడటం కాదు. ఇప్పటికైనా ప్రజల్లోకి రావాలనే మేమంటున్నాం. అసెంబ్లీ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదే పదే ఆహ్వానించారు. 80 వేల పుస్తకాలు చదివినారన్నారు. మీ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని అసెంబ్లీకి రమ్మంటే ఎందుకు రాలేదు. 2020 రెవెన్యూ చట్టం దేశానికే ఆదర్శమని ప్రకటించిన మీరు భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిననాడైన అస్సెంబ్లీకి వస్తారని ఆశించాం. నీ ఫామ్ హౌజ్‌కు కరెంటు కోతలెక్కడివి. లెక్కలు తీద్దామా. ఏ రోజు ఎంత కరెంటు సరఫరా అయింది. ఎంత సరఫరా అవుతుంది. నీ ఫామ్ హౌజ్‌కు నీ÷–లళెక్కడివి. రైతు భరోసా ఇచ్చిందే మేము. రాష్ట్రంలో ఉచిత కరెంట్ తెచ్చిందే కాంగ్రెస్. చరిత్ర ప్రజలకు తెలియదా. నీవంటున్న గురుకులాలను సందర్శిద్దామా. మాతో వస్తారా. నీవెక్కడికంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అ÷–దదె గదుల్లో పెట్టి విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేసిన మీరా మాట్లాడేది. రైతుల రుణమాఫీ కోసం రూ.20 వేల కోట్లు ఇచ్చిన సంగతి కళ్లకు కనిపించడం లేదా..? అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా. .? ఏదైనా మాట్లాడితే దానికొక ప్రాతిపదిక ఉండాలి. ముస్లింలను కాంగ్రెస్ వాడుకుంది అంటున్నావు. వాడుకుని వదిలేసే చరిత్ర కేసీఆర్‌ది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

# గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 31(తెలుగు వెలుగు):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వి.నరేందర్ రెడ్డికే మద్దతు ఉంటుందని ఖరారు చేసింది. ఈ మేరకు శుక్రవారం ఏఐసీసీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో 42 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. దాంతో పాటు ఆరు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 3.41 లక్షల గ్రాడ్యుయేట్ ఓట్లున్నాయి. ఒకప్పుడు బీఆర్‌ఎస్‌కు ఈ ప్రాంతం కంచుకోటగా ఉండగా.. తాజాగా ఈ ఎన్నికలకు బీఆర్‌ఎస్ దూరంగా ఉండటం హాట్ టాపిక్‌గా మారింది.తెలంగాణలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ స్థానంతోపాటు మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏకకాలంలో ఒకే సమయంలో రెండు ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టి.జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘోత్తంరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరు ఇరువురి పదవీకాలం మార్చి 29వ తేదీన ముగియనుంది. భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్‌ను అనుసరించి ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్‌నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానున్నది. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణ, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడిస్తారు.



# ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. "బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?" అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్‌ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావు సహా పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. దీనిపై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తెల్లం, కడియం, దానంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ వేశారు. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ కనీసం నోటీసు ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

# ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టొద్దు:మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, జనవరి 31(తెలుగు వెలుగు):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సాకుతో రైతు భరోసా పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. రైతు భరోసా పథకం కొనసాగుతున్న పథకమే అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించినవి అయినందును ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశాలు కూడా లేవని తెలిపారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపిందుకు కూడా సిద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణమే అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి రైతు భరోసా సహా ఇటీవల ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణ లబ్దిదారులను వెంటనే ఎంపిక చేసి మంజూరు చేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల సంఘం కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే తాము ఊరుకోబోమని ఆ ప్రకటనలో బండి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అభ్యంతరం చెబితే అఖిల పక్షంతో కలుద్దాంఒకవేళ ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తే అఖిలపక్షంతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైసలు జమ చేసేందుకు అనుమతి తీసుకుందామని తెలిపారు. ఇప్పటికే ఏడాది పాటు రైతు భరోసా నిధులు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, వీరిలో 40 వేల మందికి మాత్రమే మంజూరు చేసి మిగిలిన 99 శాతం మంది పేదల కడుపు కొట్టడం అమానవీయమని ఆ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.**రైతు భరోసా మంజూరులోనూ ఇబ్బంది పెట్టారు..** అలాగే వ్యవసాయ భూమిలేని 10 లక్షల మంది కూలీల కుటుంబాలకు వారి బ్యాంకు ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం కేవలం 20,336 మంది ఖాతాల్లోనే డబ్బులు జమ చేసి, మిగిలిన 9,79,000 మందికిపైగా కూలీలకు జమ చేయకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల కోసం అందిన 70 లక్షలకు పైగా దరఖాస్తుల్లో దాదాపు 40 లక్షల మంది పేదలు ఇండ్లకు అర్హులని తేలితే ఇప్పటి వరకు 72 వేల 406 మందికి మాత్రమే ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి, మిగిలిన వారిని ఎంపిక చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. తక్షణమే ప్రతి ఒక్క లబ్దిదారుడికి రైతు భరోసా సొమ్ము వేయడంతోపాటు మిగిలిన మూడు పథకాలకు సంబంధించి లబ్ది చేకూర్చే ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## నూతన ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణ శంకుస్థాపనలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, నారాయణఖేడ్ జనవరి 31:** హైదరాబాద్ పట్టణంలోని గోషామహల్ నియోజకవర్గం లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం వందేళ్ళ చరిత్రను తిరగరాస్తు పేదల పెద్దాసుపత్రి నయా ఉస్మానియా దవాఖానను గోషామహల్ లో 26 ఎకరాల విస్తీర్ణంలో,2000 పడకల సామర్థ్యంతో, అత్యాధునిక వైద్య సాంకేతికతో, కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నే కొత్త ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి , మరియు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ,మరియు మన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు సహచర ఎమ్మెల్యేల బృందం తదితరులు పాల్గొన్నారు

## మాజీ సీఎం కెసిఆర్‌ని కలసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ..



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ ను సంగారెడ్డి బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నీతృత్వంలో ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళ్లి కలిశారు.రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని పార్టీ కోసం అందరు కృషి చేయాలని మాజీ సీఎం కెసిఆర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రజలకు చేరవేయాలి , రాష్ట్రంలో ఒక్క పథకం కూడా సరిగా అమలు కావడం లేదు. నేను కొడితే మాములుగా ఉండదు. .. గట్టిగ కొట్టడం నా అలవాటు...మాములుగా కాదు గట్టిగా కొడుతా...అని కెసిఆర్ వ్యాఖ్యనించారు.కెసిఆర్ గారిని కలసిన వారిలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, TNGOS మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లత విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నక్క మంజులత నాగరాజ్ గౌడ్, రామప్ప, లావణ్య ప్రభూ గౌడ్, విష్ణువర్ధన్, పవన్, శ్రవంతి విఠల్, శ్రీకాంత్, లక్ష్మణ్, అశ్విన్, విఠల్, నాయకులు మల్లేశం పాల్గొన్నారు.


## సంగారెడ్డి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం నూతన కార్యవర్గం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వాసుదేవ శర్మ గారు విచ్చేసి కార్యవర్గానికి ఆశీస్సులు తెలిపారు.. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా శ్రీ మదుపతి అడివయ్య స్వామి, కార్యదర్శిగా రాజశేఖర్ శర్మ, కోశాధికారిగా మదుపతి శంభుప్రసాద్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన ధూపదీప నైవేద్య అర్చకులు అందరూ కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది..ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఆశయాలకు తోడ్పాటు చేస్తామని తెలుపడం జరిగింది.. మరియు ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## మాజీ మంత్రి హరీష్ రావుని కలసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హైదరాబాద్ లో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , సంగారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మర్యాదపుర్వాకంగా కలిశారు.సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి పాటుపడి ఇటీవల కౌన్సిలర్ గా పదవీకాలం ముగించుకున్న సందర్బంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తో కలసి హరిష్ రావు గారిని కలిశారు.అవకాశం కల్పించి పట్టణ అభివృద్ధికి భాగస్వామ్యం కల్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి,. హరీష్ రావు గారికి, కెసిఆర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.



# నేడు జిల్లా వ్యాప్తంగా పెన్షన్లు పంపిణీకి ఏర్పాటు : కలెక్టర్ పి ప్రశాంతి

**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో(అనపర్తి):** నేడు (శనివారం) జిల్లా వ్యాప్తంగా 2,36,331 మందికి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు నేపథ్యంలో క్షేత్ర స్థాయి అధికారులకు, పెన్షన్ పంపిణీ చేసే సిబ్బందికి తగిన సూచనలు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు.జిల్లా వ్యాప్తంగా పెన్షన్ పంపిణీకి 9041 క్లస్టర్ ఏరియాలో 5158 మంది పిడివో ల ద్వారా ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సగటున ప్రతి పెన్షన్ పంపిణీ అధికారులకి (పి డి వో) 46 పింఛన్లు చొప్పున పంపిణి చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 1 వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చెయ్యడం జరుగుతుందని ఆమె తెలిపారు.జిల్లాలో మొత్తం 2,36,331 మందికి 17 కేటగిరిలలో రూ.102,14,40,000 సంబంధించిన బ్యాంకు బ్రాంచి ద్వారా లబ్దిదారులకు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.మండల వారీగా అనపర్తి 10,206 మంది రూ.43370500, బిక్కవోలు 10,537 రూ. 44279000 , చాగల్లు 9271 రూ. 39833000 , దేవరపల్లి 10900 రూ. 467995000 , గోకవరం 10439 రూ 45563000 , గోపాలపురం 9030 రూ.38691000,కడియం 118309 రూ. 51096500, కోరుకొండ 12,170 రూ.54328000 , కొవ్వూరు 10050 రూ.43019000 , కొవ్వూరు అర్బన్ 3916 రూ.17361500 , నల్లజర్ల 11421 రూ.489170000 , నిడదవోలు 10345 రూ.44896000 , నిడదవోలు (పట్టణ) 4221 రూ.18798000 , పెరవలి 10217 రూ.43682500 , రాజమండ్రి అర్బన్ 28469 రూ.123686000 , రాజమండ్రి రూరల్ 19666 రూ.85888 000 , రాజానగరం 15324 రూ.66955000 , రంగంపేట 8779 రూ.37716000 , సీతానగరం 11459 , రూ.487 52000 , తాళ్లపూడి 7790 రూ. 33089500 , ఉండ్రాజవరం 10328 మందికి రూ.44704500డిఆర్డిఎ పిడి ఎన్వివిఎస్ మూర్తి శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 11 బ్యాంకులకి చెందిన 71 బ్రాంచీల



నుంచి నగదు ఉపసంహరణ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఫిబ్రవరి 1 ఒకటవ తేదీన జిల్లాలోని 512 క్లస్టర్ పెన్షన్ పంపిణీ అధికారులు అధర్వ్యంలో పెన్షన్ లబ్దిదారులకు ఇంటి వద్దనే పంపిణి చేయనున్నట్లు ఆమె తెలిపారు.

# పదవీ విరమణ.. సత్కారం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తెలుగు వెలుగు):** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు ఏఎస్సైలు ఏ ఆర్ ఎస్ ఐలను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సత్కరించారు. ఇల్లందు పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న సర్వయ్య మణుగూరు పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న నిజాం అలీ అర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న ఏ ఆర్ ఎస్ ఐ ఓం ప్రకాష్ మిశ్రాలు పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ







అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఏసోబు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తెలుగు వెలుగు):** రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపులో భాగంగా శుక్రవారం రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు విధిగా ధరించాలని ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సెల్ఫోన్ లో మాట్లాడటం నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని ఆయన చెప్పారు. ద్విచక్ర





వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని దాని ద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్ కాపాడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ ర్యాలీలో రవాణా పోలీస్ శాఖ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా ముర్రేడు వాగు బ్రిడ్జి వద్ద నుండి తిరిగి రైల్వే స్టేషన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి వెంకటరమణ, సిక్స్త్ బెటాలియన్ సీఐ బ్రహ్మం, మోటార్ వెహికల్ అధికారులు మనోహర్, భీమ్ సింగ్, వెంకట పుల్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాసరావుకి ఆత్మీయ సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 31(తెలుగు వెలుగు):** సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ లో సుమారు 34 సంవత్సరాలపాటు పనిచేసి శుక్రవారం పదవీ విరమణ గావిస్తున్న జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సికే.శ్రీనివాసరావుని సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ పూల మాలలతో శాలువాలతో జ్ఞాపికలతో ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డీజీఎం(పర్సనల్ ) లు ఎస్. వరప్రసాద రావు, వైవిఎల్ వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, బి. గట్టు స్వామి కే.శివ కుమార్, వి.అనిల్, డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, ప్రవీణ్ కుమార్, జికే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ ఏఈపిఏటిబి సెల్ ఆర్‌సి ఐఆర్ అండ్ పిఎం ఈఈ సెల్ ఈఆర్‌పి కమ్యూనికేషన్ స్పోర్ట్స్ సిపిఆర్ఎంఎస్ విభాగాల డిజిఎం(పర్సనల్) లు, పర్సనల్ మేనేజర్లు, డివై.పిఎం లు, సీనియర్ పిఓలు ఇతర అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ల సిబ్బంది పాల్గొన్నారు.



## మెగాస్టార్ చిరంజీవి,దిల్ రాజుకి ఎమ్మెల్యే వివాహ ఆహ్వానం

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో(అనపర్తి):** అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల తనయుడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వివాహానికి శుక్రవారం స్వయంగా ఎమ్మెల్యే నల్లమిల్లి వెళ్లి పలువురు ప్రముఖులకు వివాహ శుభ పత్రిక అందించి ఆహ్వానించడం జరిగింది.ఫిబ్రవరి 8 న జరిగే జూబ్లీ హిల్స్,జె ఆర్ సి కన్వెన్షన్ విష్పర్ వ్యాలీ(హైదరాబాద్) లో జరిగే మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వివాహానికి సినీ ప్రముఖులు మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ ప్రొడ్యూసర్ దిల్ రాజు, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జివిరెడ్డి, శిరీష్ రెడ్డి,సి హరి కిరణ్ ఐఎఎస్, అడ్వకేట్ కుమార్ స్వామి, సత్యనారాయణ రెడ్డికి హైదరాబాద్ లో ఎమ్మెల్యే నల్లమిల్లి శుభలేఖలు అందించి వివాహానికి ఆహ్వానించడం జరిగింది.ఎమ్మెల్యే నల్లమిల్లి తో పాటు గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు,ఎం ఎస్ ఎన్ చౌదరి(సాయి) ఉన్నారు.





# డిపో ఆధ్వర్యంలో ప్రగతి చక్ర అవార్డ్స్ కార్యక్రమం





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 31(తెలుగు వెలుగు):** కొత్తగూడెం డిపోలో ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతి చక్ర అవార్డ్స్ కార్యక్రమం జరిగింది. గత డిసెంబర్ నెలకు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు డ్రైవర్లు మెయింటెనెన్స్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. అనంతరం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రాయింగ్ కాంపిటీషన్ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన వివేకవర్ధిని స్కూల్ ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి వన్ టౌన్ సిఐ కరుణాకర్, డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ సూపర్వైజర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలి







**● జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 31(తెలుగు వెలుగు):** పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు సిబ్బందికి వ్యక్తిగత కుటుంబపరమైన శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. **ప్రతిభ చూపిన వారికి మెడల్స్...** పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు సిబ్బందికి మెడల్స్ ను జిల్లా ఎస్పీ అందజేశారు. పోలీసు శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మెడల్స్ ను అందజేశారు. పోలీసు శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారీగా కఠిన సేవా ఉత్తమ సేవా సేవా పతకాలతో పాటు యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ పేరెడ్ మైదానం నందు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేసే పోలీసు అధికారు లు సిబ్బందికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ పతకాలు సాధించిన వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రజలలో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా పోలీసు అధికారులు సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బీ సిఐలు నాగరాజు, శ్రీనివాస్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పంట పొలాలకు చివరి మడి వరకు నీరందిస్తాం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





**కొడిమ్యాల:జనవరి31(తెలుగు వెలుగు):** చొప్పదండి నియోజకవర్గంలో వరి పంటలకు చివరి మడి వరకు సాగు నీరు అందిస్తాం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.శుక్రవారం రోజున కొడిమ్యాల మైసమ్మ చెరువు నుండి పోతారం రిజర్వాయర్ కు పంపులు ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఒక్క ఎకరం కూడా నీళు లేకుండా ఎండిపోవడం చొప్పదండి నియోజకవర్గంలో జరుగదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో ప్రత్యేక సమీక్ష నిర్వహించి,రైతులు నీళ్ల కోసం ఎదిరిచూడక ముందే అందిస్తున్నాం అని తెలిపారు, గతంలో రైతులు రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తే తప్పా సాగు నీరు రాలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరీ నారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,నాయకులు గుడి మల్లికార్జున్ రెడ్డి,పిడుగు ప్రభాకర్ రెడ్డి,ముత్యం శంకర్,చంద్రమోహన్ రెడ్డి,గాజుల అజయ్,గోల్కొండ రాజు,జలంధర్,లక్ష్మారెడ్డి,వడ్లకొండ హన్మాండ్లు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వహించినప్పుడే గుర్తింపు

**● జనరల్ మేనేజర్ సెక్యూరిటీ అధికారి చందా లక్ష్మి నారాయణ**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 31(తెలుగు వెలుగు):** క్రమశిక్షణతో విధులు నిర్వహించినప్పుడే గుర్తింపు లభిస్తుందని జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) అధికారి చందా లక్ష్మి నారాయణ అన్నారు. శుక్రవారం సెంటర్లో నాలుగు రోజుల పాటు జరిగిన 48వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) అధికారి చందా లక్ష్మి నారాయణ హాజరై మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యమని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితంలోనే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా మెయిన్ గేటు వద్ద చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుందని చెప్పారు. ఎస్ అండ్ పి సి విభాగాన్ని పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుందని పేర్కొన్నారు. సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ సింగరేణి ఆస్తులు స్థలాలను పరిరక్షించాలని చెప్పారు. సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. యం.డి. జాకీర్ హుస్సేన్ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం మాండేటరీ కాషనరీ ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్ ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్ క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు. 48వ బ్యాచ్ ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బంది జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) అధికారి చేతుల మీదుగా శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసర వస్తువులు వితరణ గావించారు. ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన యం.ఏ. యం.హెచ్. జోసెఫ్, నల్లాల సతీష్ కుమార్ కు బహుమతి ప్రధానం చేశారు. డి.నారాయణరెడ్డి ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, జి.భాస్కర్ రెడ్డి జమేదార్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతో పాటు నైపుణ్యత పెంపొందించాలి

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పిల్లలకు విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యత పెంపొందించాలని ఏ జి ఎం ఆలీషా అన్నారు. శుక్రవారం అనపర్తి నారాయణ స్కూల్లో ఎజిఎం ఆలీషా ఆధ్వర్యంలో మాస్టర్ షెఫ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నంద కుమార్ మాట్లాడుతూ చక్కగా తల్లిదండ్రులతో కలిసి పిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. పిల్లలు తల్లితండ్రులతో కలిసి చక్కని వంట పదార్థాలు సిద్ధం చేయగా అక్కడికి విచ్చేసి తల్లిదండ్రులు పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, ఇంచార్జి వెంకటరమణ, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ గేమ్‌లో రాణించిన శ్రీ చైతన్య విద్యార్థి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 తెలుగు వెలుగు :**రాష్ట్ర స్థాయిలో జరిగిన సాఫ్ట్ బాల్ గేమ్ లో వికారాబాద్ జిల్లాకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి జి . నిషిత్ అద్భుతమైన ప్రతిభ కనబరిచిన నిషిత్ నీ శ్రీ చైతన్య యాజమాన్యం అభినందించారు.ఏ జి ఎం మాట్లాడుతూ ఆటలలో సత్తా చాటే వారు జీవితంలో కూడా సత్తా చటుతారు అని కొనియాడారు.డైరెక్టర్ శ్రీవిద్య మేడం , ఏ జి ఎం పల్లె వెంకట్, ఏ సి ఓ వీరయ్య స్వామి, ప్రిన్సిపాల్ హన్మంతు రావు , డీన్ శివరామ్ రెడ్డి గారు, అసోసియేట్ డీన్ రమేష్, పి ఈ టి బందయ్య, ఉపాద్యాయ బృందం అభినందించారు.



# ఎమ్మార్పీఎస్ మహిళ జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా వనిత

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి:** జగిత్యాల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకురాలు శనిగరపు కాంత ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కమిటీ నేతృత్వంలో మహిళా విభాగం నూతన కమిటీ జిల్లా మహిళా ఇంచార్జ్ గా పెగడపల్లి గ్రామానికి చెందిన సీపెల్లి వనిత ను నియమిస్తున్నట్లు రాష్ట్ర నాయకురాలు కాంత నియామక పత్రం అందజేశారు.జిల్లా కో ఇంచార్జ్ గ మహాకంకాళి లక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధిగా సీపెల్లి జమున, ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్,కొల్లూరి సురేందర్,రాష్ట్ర మహిళా నాయకురాలు గడ్డం కొమురక్క,రాష్ట్ర నాయకురాలు శారద, మొకెనేపల్లి రాజమ్మ, వడ్లూరి నరవ్వ, బొమ్మేన సుకున,బొమ్మేన వసంత, బొమ్మేన కొమురవ్వ, బొమ్మేన రేనా, దుమాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నా సెలవు దినం ప్రకటించేంతవరకు మా తరపున ప్రభుత్వంతో పోరాడాలని మాజీ మంత్రి హరీష్ రావును కలిసినా బంజారా సేవాలాల్ సంఘు నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ జనవరి 31:** హైదరాబాద్ కోకాపేట వారి నివాసంలో కలిసిన బంజారా సేవాలాల్ సంఘు నాయకులు కలిసి రేపు జరిగే ఫిబ్రవరి 15న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నీ సెలవు దినం ప్రకటించినంతవరకు మా తరుపున ప్రభుత్వంతో పోరాడి అదే విధంగా ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం సెలవు దినం ప్రకటన చేసే విధంగా మీ పోరాటం ఉండాలని గత సంవత్సరంలో ఐచిక సెలవులు కాదు మాకు ప్రభుత్వ సెలవు కావాలని బంజారా సేవాలాల్ సంఘుం డిమాండ్ చేస్తా ఉన్నది కావున ఈ కార్యక్రమం చాలా అద్భుతమైన కార్యక్రమం అనీ వారు తెలిపారు మేము మా ప్రభుత్వం ఉన్నప్పుడు అధికారికంగా స%శీ%త్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి అధికారికంగా



నిర్వహించనైనది అదేవిధంగా బంజారాల యొక్క బంజారా హిల్స్లో సేవాలాల్ కొమరం భీమ్ భవనం నిర్మించడం జరిగింది. అదేవిధంగా 500 జనాభా కలిగిన గిరిజన తండాలను గ్రామపంచాయతీగా గుర్తించడం జరిగింది. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది అని వారు తెలిపారు కావున మీ తరపున నేను ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా పోరాటం చేసి సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సులువుదినం ప్రకటించేంతవరకు కృషి చేస్తానని తెలిపారు ఈట్టి కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సంఘ్ మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ బంజారా సేవాలాల్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్ నాయక్ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి రాజు నాయక్ మోహన్ నాయక్ శ్రీనివాస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

**• ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా అమలు చేస్తా • 8 కోట్ల 43 లక్షల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అసెంబ్లీ స్పీకర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 తెలుగు వెలుగు :**ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ మండలంలో శుక్రవారం 8 కోట్ల 43 లక్షల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గ్రావించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 80 లక్షల వ్యయంతో దన్నారం నుండి కామారెడ్డిగూడ బిటి రోడ్డు శంకుస్థాపన, కామారెడ్డి గూడలో 13 లక్షలతో సీసీ రోడ్డు, పీరంపల్లిలో 25 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ప్రారంభం, కొటాలగూడెం 40 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం మరియు 195 లక్షలతో పిడబ్లుడి రోడ్డు నుండి కోటలగూడ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 450 లక్షలతో కొత్తగూడ నుండి లాల్ సింగ్ తండా బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 35 లక్షలతో చేపట్టిన సిద్దులూర్ సీసీ రోడ్డు ప్రారంభం, మురుగు కాలువల నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో సభాపతి మాట్లాడుతూ... ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ.. ప్రజలకు సేవ చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తానని స్పీకర్ అన్నారు. పీరంపల్లి ప్రాథమిక





పాఠశాలను సందర్శించిన స్పీకర్ చేతుల మీదుగా తమ్మలి సత్యనారాయణ ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను పాఠశాలకు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్ కుమార్, ప్రత్యేక అధికారులు ప్రసన్నలక్ష్మి, కల్పన, పంచాయతీ కార్యదర్శులు రుక్మిణి, ప్రసన్న కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్, మాజీ సర్పంచులు రాఘవన్ నాయక్, రాములు నాయక్,వేమారెడ్డి,బాల్



రెడ్డి,సిద్దులూరు గ్రామానికి చెందిన లింగారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశం, ముత్తంగి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంజయ్య, నాగని యాదయ్య,నాగని పరమేశ్వర్, నమ్ము, పరమేష్, జహంగీర్ ,ఎర్ర ప్రభాకర్, యాదయ్య, చిన్న లచ్చి పరమేశ్వర్ మాజీ జెడ్పిటిసి మైపాల్ రెడ్డి, సామల కర్ణాకర్ రెడ్డి, మనోజ్ గౌడ్, మాజీ సర్పంచ్ గురువారెడ్డి, ఆర్టిఏ నెంబర్ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో రాలి

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ :** ఈ రోజు మండల కేంద్రంలో వేల గొంతులు లక్ష డప్పుల మంద క్రిష్ణ మాదిగ గారికి మద్దతుగా మాదిగ JAC ఆధ్వర్యంలో ప్రధాన పు రవీధుల గుండా 100 డప్పుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఫిబ్రవరి నెల 7 వ తేదీన జరిగే లక్ష డప్పుల ప్రదర్శనకు మా మండలం తరుపున సాంఘిబావం తెలియజేస్తున్నాము అన్నారు. ABCD వర్గీకరణకు మద్దతుగా BRS మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధు, కాంగ్రెస్, BRS పార్టీ మద్దతు ప్రకటించాయి ఈ యొక్క కార్య క్రమంలో MRPS మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య, మండల అధ్యక్షుడు రొమాల సాయిలు, మూసాపేట్ సంగయ్య, రొమాల మాణిక్యం, తుకారాం, నాగరాజు, సురేష్, పాండు, నరేష్, నాందేడ్ శివ, కమలాపురం బేతయ్య, విరోజిపల్లి కిష్టయ్య, జుకల్ దావీదు, మల్కాపురం సాయిలు, బద్దారం కిష్టయ్య, వివిధ గ్రామాల దళిత సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు మాదిగల ధర్మ యుద్ధ భేరి డప్పుల ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది.



# పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** శంకరంపేట్ పట్టణంలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై అమ్మ వారి కి పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు



మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రమేశ్, భూత్కూరి సుభాష్, ఆలయ నిర్మాణ కర్తలు ఫణి కుమార్ కుమ్మరి మల్లేశం, బీడీల ప్రవీణ్ సతీష్ గౌడ్ 'మాజీ వార్డ్ మెంబర్ రామకృష్ణ గౌడ్ మరియు ప్రియాంక కాలనీ వాసులు పాల్గొన్నారు.



# సెయింట్ జూడ్స్ పాఠశాలలో ఘనంగా 61వ వార్షికోత్సవ వేడుకలు





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 తెలుగు వెలుగు** :వికారాబాద్ పట్టణంలోని సెయింట్ జూడ్స్ హై స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సెయింట్ జోసెఫ్ ప్రావిన్స్ హైదరాబాద్ రెవరెండ్ సిస్టర్ మార్గరెట్ మేరీ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా, వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అర్థ సుధాకర్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ రషీద్, సిస్టర్ డాక్టర్ వేలంగిని కుమారి సిఎస్ఏ ప్రావిన్షియల్ కౌన్సిలర్ సెయింట్ జోసెఫ్ ప్రావిన్స్ హైదరాబాద్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఎంతో అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తమ పాటలతో నృత్యాలతో అందరినీ అలరించారు. అతిథులుగా విచ్చేసిన ముఖ్యులు అందరూ ఉపన్యాసించి విద్యార్థులను అభినందించారు. విద్య యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారు. ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించి మంచి భవిష్యత్తు ని నిర్మించు కోవాలని సూచించారు.

# వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆహారం పంపిణీ



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** రైజింగ్ హాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయింత్రానికి భోజనాలు పంపిణీ చేశారు. శుక్రవారం హెల్పింగ్ హాండ్స్ అధినేత పులగం నాగిరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా వృద్ధులకు ఆహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొవ్వూరి దుర్గారెడ్డి, చావలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గుజరాత్‌లో గుడి చంద్ర శేఖర్‌కు ఘన సన్మానం....

**తెలుగు తెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరం పెట్ రామాలయ అర్చకులు స్థానిక పురోహితులు రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్ కు గుజరాత్ లోని అహ్మదాబాద్ సబర్మతి ఆశ్రమం నందు ఘన సన్మానం జరిగింది. రుద్ర పరిషద్ అందోలు ఆద్వర్యం లో సంఘ సభ్యులు గత 10 రోజులుగా గుజరాత్ జ్యోతిర్లింగాల దర్శనం తో పటు లోక కల్యాణం అర్థం ప్రత్యేక పూజలు అభిషేకములు పారాయణములు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంగ సభ్యులు గుడి. రాఘవేంద్ర చారి. జోషి. శేషాద్రి శర్మ. భుజంగ శర్మ. గుడి. శ్రీనాథ్.. ప్రముఖ వేద పండితులు జోషి ఆదిత్య శర్మ.రామేశ్వర్ రావు. శర్మ. తదితరులు మహిళా సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు...




# వాసవి భక్తిశ్రద్ధలతో కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం

● వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పోటెత్తిన భక్తులు



**పత్తికొండ జనవరి 31(తెలుగు వెలుగు):** కర్నూలు జిల్లా పత్తికొండలో ఆర్య వైశ్యులు కొలిచే దైవం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు పూజల కోసం భారీగా తరలివచ్చారు. ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి ఉదయం 6 గంటల నుండి 11.30 విశేష సంకల్పము, అమ్మవారికి 54 లీటర్ల పాలభిషేకం, పంచామృత అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, అత్మార్పణము, జలాభిషేకము , పంచామృతం, అభిషేకము మరియు సుగంధ దవ్యాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద సంఘం అధ్యక్షుడు ఈర్లదిన్నె రమేష్ బాబు దంపతులను పురోహితులు శాలువాలు కప్పి సన్మానించారు. పూజా కార్యక్రమం కోసం ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకులు ఈర్లదిన్నె మమత మరియు సంఘం సభ్యులు భారీగా తరలివచ్చారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి కటాక్షవణం, పుష్పార్చన, కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం, అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్య కులస్తులకు పెద్దపీట వేసిందని, ఆర్యవైశ్యులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారిక దినోత్సవం గా ప్రకటించడం మరియు ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 181 ను హర్షిస్తూపట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పదవీ విరమణ చేసిన హెడ్మాస్టర్ రంగస్వామికి ఘన సన్మానము



**దేవనకొండ జనవరి 31(తెలుగు వెలుగు):** దేవనకొండ మండలం కే. వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న వై రంగస్వామి శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఎస్ టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న ,మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ సన్మాన సమావేశానికి హాజరయ్యారు. వీరిలో ఎల్లారెడ్డి, శ్రీనివాసులు ఉచీరప్ప,అబ్రహాము, శ్రీహరి నరసింహులు చంద్రశేఖర్ పరమేశప్ప, బాలరాజు, చింతా శ్రీనివాసులు, రంగన్న, హనుమంతప్ప, తదితర ఉపాధ్యాయులు హాజరై పదవీ విరమణ చేసిన వై రంగస్వామికి శాలువలు కప్పి, పూల దండలు వేసి ఘనంగా సన్మానించారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితం సాగించాలని వారు కోరారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలి



**పత్తికొండ జనవరి 31(తెలుగు వెలుగు):** పత్తికొండ నియోజకవర్గం లోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి, హొసూర్ దగ్గర తూము ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. గురువారం కామ్రేడ్ ఈశ్వర్ రెడ్డి భవనంలో పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు వేగవంతంగా చేసి, సాగు భూములకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతులందరూ వర్షాధారంపై పంటలు పండిస్తున్నారని, సాగునీరు అందించడం వల్ల వలసలు నివారించవచ్చని అన్నారు. ప్రతి గ్రామానికి సాగునీరు అందించాలని, అలాగే తూములు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా ఇన్చార్జి నిమ్మల రామానాయుడు, పత్తికొండ ఎమ్మెల్యే కె శ్యాం కుమార్, జిల్లా కలెక్టర్ రంజిత్ భాష స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో పోరాటాలకు సిద్ధం కావాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు రంగారెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు వాసులకు నూతన వేఫర్స్ రుచులను పరిచయం చేస్తాం



**ప్రొద్దుటూరు జనవరి 31(తెలుగు వెలుగు):** ప్రొద్దుటూరు వాసులకు నూతన వేఫర్స్ రుచులను పరిచయం చేస్తామని ప్రొద్దుటూరు బెల్జియం వేపర్స్ కో ఫ్రాంచైజీ నిర్వాహకులు చంద్ర సుమంత్, కృష్ణ రేవంత్ తెలిపారు. శుక్రవారం స్థానిక టిబి రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన బెల్జియం వేపర్స్ కో దుకాణాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులతో లభ్యమయ్యే వేఫర్స్ వెరైటీ లను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ కె.సి.ఎంటర్ ప్రైజెస్ తరపున తాము ప్రొద్దుటూరు లో ఈ బెల్జియం వేపర్స్ కో దుకాణాన్ని ఏర్పాటు చేశామని, ఇండియా వరకు ముంబై ఈ కంపెనీ హెడ్ క్వార్టర్స్ అని తెలిపారు. ప్రొద్దుటూరు వాసులకు వేపర్స్ ఈ రకమైన ఫ్లేవర్ ను తామే పరిచయం చేయబోతున్నట్లు వివరించారు. ప్రొద్దుటూరు ప్రజలు ఈ నూతన చాక్లెట్ ఫ్లేవర్ ను ఆస్వాదించాలని తెలిపారు.

# మెనూ ప్రకారమే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఉండాలి

● జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం, డివైఈవో శివ ప్రకాష్ రెడ్డి



**రాయచోటి జనవరి 31(తెలుగు వెలుగు):** విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని, అందుకు ఉపాధ్యాయులు తమ తోడ్పాటును అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి లు సూచించారు. శుక్రవారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో వారు మాట్లాడుతూ సంగ్రహణాత్మక పరీక్షలలో వచ్చిన మార్కులు ఆధారంగా పదవ తరగతి విద్యార్థులను ఏ,బి,సి, డి గ్రూపులుగా విభజించి వారు కూడా ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక ప్రణాళిక అనుసరించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్సీఈఆర్టీ రూపొందించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. శనివారం సంబేపల్లి నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన ఉన్నందున ఉపాధ్యాయులందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. తమ పాఠశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు. ఇకపై క్లస్టర్ కేంద్రీకృతంగానే విధ్యా కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో జరగబోవు ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం (టిస్) లోని వివరాల ఆధారంగానే జరుగుతాయి కాబట్టి ఉపాధ్యాయులందరూ టిస్ నందు తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నందు మెనూ తప్పనిసరిగా పాటించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలు పరిష్కరించాలి



**పత్తికొండ జనవరి 31(తెలుగు వెలుగు):** పత్తికొండ పట్టణ శివారంలో ఉన్న దిద్దీసేన్ కాలనీ, వి .కె. ఆదినారాయణ రెడ్డి నగర్. పార్వత కొండ కాలనీలో ఇంటి నెంబర్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు జల్జీవన్ పథకం కింద త్రాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని పత్తికొండ గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశాన్ని ఆయా కాలనీ వాసులు సిపిఐ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్బంధించారు. శుక్రవారం స్థానిక చదువులు రామయ్య భవన్ నుండి వందలాది మందితో పత్తికొండ గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమావేశానికి దూసుకొని పోయి సమావేశం జరుగుతున్న ప్లేస్ లో గంటసేపు దిగ్బంధించి సమావేశాన్ని అడ్డుకున్నారు. సమస్యల పట్ల సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో గత 15 సంవత్సరాల కిందట ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి నిరుపేదలకు స్థలాలు ఇచ్చి మూడు కాలనీలు ఏర్పాటు చేయడం జరిగినది. వీకే ఆదినారాయణ రెడ్డి నగర్. పార్వతికొండ కాలనీ,దిద్ది సేన్ కాలనీ, ఏర్పాటుచేసి పేద ప్రజలు కొట్టాలేసుకొని గత 15 సంవత్సరాల నుండి ఆ కాలంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం చేస్తున్నారు అన్నారు. ఇప్పటికే విద్యుత్ శాఖ వారు, గ్రామపంచాయతీ వారు కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, ఇండ్లకు ఇంటి నెంబర్లు లేక ఓటర్ ఐడెంటి, రేషన్ కార్డు కావాలన్నా ఇతర పనుల కోసం ఇంటి నంబరు అడుగుతున్నారు అని, ఇంటి నెంబర్ లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ప్రభుత్వ అధికారులకు అనేక దఫాలుగా ఆందోళనలు, ధర్నాలు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. పాలకులు, అధికారులు, జనాలు లేని ప్రదేశంలో సిసి రోడ్లు ,డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేస్తున్నారని, పేద ప్రజలు నివసిస్తున్న కాలనీ పట్ల ఎందుకు ఇంత పక్షపాతం అని వారు ప్రశ్నించారు. ఈ కాలనీ సమస్యలపై స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము దీపికకు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర, కారన్న, కృష్ణ, తిమ్మయ్య ఎఐటియుసి నియోజక అధ్యక్ష కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న ,ఎఐవైఎఫ్ మండల అధ్యక్షులు ఉపేంద్ర, పట్టణ సహాయ కార్యదర్శి ఏం కే సుంకన్న, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు నాగేంద్ర, రవి, రామాంజి నమ్మ, సరస్వతి, జానకి, అనురాధ, సుహాసిని, మాబ్బి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

● మంగళంపల్లిలో సిసి రోడ్లకు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ రూపనంద రెడ్డిలు



**ఓబులవారిపల్లి జనవరి 31(తెలుగు వెలుగు):**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అలాగే పల్లె ప్రగతికి పాటుపడుతూ ప్రజా సంక్షేమానికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తుందని ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే శ్రీధర్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి లు సూచించారు శుక్రవారం మంగళపల్లి గ్రామంలో 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇరువురు కలయికతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రతి పల్లెకు ప్రగతి కనపడేలా కృషి చేస్తూ అన్ని గ్రామీణ ప్రాంతాల్లోనూ రోడ్ల నిర్మాణం పనులు శ్రీకారం చుట్టామన్నారు వారి సహకారంతో మంత్రులు నారా లోకేష్ సహకారంతో రాష్ట్ర మంత్రుల సూరి మేరకు మన రైల్వే కోడూరు నియోజకవర్గ అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తూ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మా అభివృద్ధి మా అజెండా అంటూ వారు అభిప్రాయం వ్యక్తం చేశారు శివయ్య నాయుడు కోటిమ నాయకులు తల్లి 0.వెంకట రమణారెడ్డి కల్లా చలపతి మల్లికా ర్జున్ రెడ్డి బత్తిని వేణుగోపాల్ రెడ్డి ప్రేమ్ కుమార్ మధుసూదన్ రెడ్డి తది తర కూటమి నాయకులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా కూడా చైర్మన్.. రూపానంద రెడ్డి

● హర్షం వ్యక్తం చేస్తున్న కూటమి నాయకులు పలువురు విద్యావేత్తలు

**ఓబులవారిపల్లి జనవరి 31(తెలుగు వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి పట్టభద్రుల ఎన్నికల పరిశీలకులుగా కడప అర్బన్ డెవలప్మెంట్ కూడా చైర్మన్ మరియు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డిని నియమించడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు కూటమి నాయకులు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నా పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నమ్మకంతో ఎన్నికల పరిశీలకులుగా నియమించినందుకు ఎంతో ఆనందంగా ఉందని ఆయనకు విధేయతను అందిస్తూ ప్రత్యేకించి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు కృష్ణ గుంటూరు బాపట్ల జిల్లాలకు సంబంధించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పరిశీలకులుగా నియమించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యత యుతంగా నిజాయితీగా పనిచేసి నమ్మకాన్ని విధేయుడుగా నిజాయితీగా నా శక్తి మేరకు బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు



# వేంపల్లెలో భక్తి శ్రద్ధలతో వాసవి మాతా ఆత్మార్పణ దినోత్సవం




**వేంపల్లి జనవరి 31(తెలుగు వెలుగు):** వేంపల్లె పట్టణంలోని 120 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం భక్తీ శ్రద్ధలతో నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు.ఇందులో భాగంగా ఆలయంలో అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఉదయాన్నే శ్రీ వాసవి మాతకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. వేద మంత్రోచ్ఛరణతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాయవరం సురేంద్ర దంపతులు చండీహోమము నిర్వహించారు.ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో 15మంది కన్యక లకు మహిళలకు మంగళ స్నానాలు చేయించి తాంబూలాలూ అందజేశారు.అనంతరం వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ఒడిబియ్యం పెట్టారు. మహిళలు అగ్నిగుండంలో గుండ ప్రవేశం చేసి తమ భక్తిని చాటుకున్నారు.ఇందులో భాగంగా ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, కామిశెట్టి ప్రవీణ్,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరిక్రిష్ణ,అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్,మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణమండపం,అవోపా,అవోపా మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు ప్రజలు ప్లాట్లు కొనుగోలులో బంపర్ ఆఫర్

**• మహాన్ రియల్టీ డైరెక్టర్లు**




**ప్రొద్దుటూరు జనవరి 31(తెలుగు వెలుగు):** కర్నాటక రాజధాని బెంగళూరు నగరంలో వైట్ ఫీల్డ్ నందు అన్ని వర్గాల ప్రజలకు ప్లాట్లు కొనుగోలులో బంపర్ ఆఫర్ ఉపయోగించుకోవాలని మహాన్ రియల్టర్ డైరెక్టర్లు ఇరగంరెడ్డి అనుదీప్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, పాతకోట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. బెంగళూరు నగరానికి చెందిన మహాన్ రియల్టీ సంస్థ బ్రాంచ్ ఆఫీసు ను శుక్రవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని ఎఫ్ 4 నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగళూరు లో తాము ఇప్పటికే 5 అపార్ట్మెంట్ ప్రాజెక్టులను పూర్తి చేశామని, ప్రస్తుతం వైట్ ఫీల్డ్ నందు 6వ ప్రాజెక్టు ను లాంచ్ చేస్తున్నామని ఇక్కడ స్క్వేర్ ఫీట్ ?5999/- కే మార్చి వరకు అందుబాటులో వుందని వివరించారు. అమెనిటీస్ వాల్యూ తొలగించి ఈ ధరకు అందిస్తున్నామని తెలిపారు. కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ప్రొద్దుటూరు ప్రజలకు ఆసక్తి వున్న తమ ప్రొద్దుటూరు ఆఫీసులో సంప్రదిస్తే ఫ్రీ సైట్ విజిట్ విత్ వెహికిల్ అండ్ ఫుడ్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలో ప్రొద్దుటూరు లో కూడా ప్రాజెక్ట్ లాంచ్ చేయనున్నామని వివరించారు. మరిన్ని వివరాలకు 8333082809 నెంబర్ ను సంప్రదిమచాలని సూచించారు. ఈ సందర్భంగా బ్రాంచి ఆఫీసును టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టిడిపి నాయకులు బచ్చల వీరప్రతాప్, సినీ హబ్ అధినేత బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు బ్రాంచ్ మేనేజర్ ఇరగం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రామచంద్రారెడ్డి, జయరామి రెడ్డి, ఎల్ సి పి కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి జనవరి 31(తెలుగు వెలుగు):** నగరంలోని అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాదారు. రోజూ ఎంతమంది వస్తున్నారు? ఎన్ని టోకెన్లు ఇస్తున్నారు? ఆహార పదార్థాలు సకాలంలో వస్తున్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయం సిబ్బంది ప్రతి నిత్యం అన్నా క్యాంటీన్లు పరిశీలించి ప్రజలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ఆ సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏవైనా అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు.



# పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహాకారం అందించండి

**• పత్తికొండ సిహెచ్‌సి ప్రభుత్వాసుపత్రిని 100 పడకలకు పెంచాలి**



**పత్తికొండ జనవరి 31(తెలుగు వెలుగు):**పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను పత్తికొండ బిజెపి తాలూకా కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు కోరారు. శుక్రవారం పాత్రిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను ప్రత్యేకంగా కలిసి పత్తికొండ ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికీ పూర్తి సహాయ సహకారాలు అందించి పత్తికొండ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందించాలనికోరానని తెలిపారు. గతకొన్నేళ్లుగా ఆసుపత్రి ఏ మంత్రం అభివృద్ధికి నోచుకోక పూర్తి ఇక్కడి ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపామన్నారు. పత్తికొండ ప్రభుత్వాసుపత్రిలో అత్యవసర చికిత్సలకు ఏమాత్రం తావులేదు అన్నారు. కేవలం పత్తికొండ ప్రభుత్వ వైద్యశాల ప్రథమ చికిత్స కేంద్రంగా ఉందన్నారు. అత్యవసర చికిత్సల కోసం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కర్నూలు నగరానికి వెళ్లాల్సి వస్తుందన్నారు. ఆయా వ్యాదులకు సంబందించిన, అత్యవసర చికిత్సల వైద్యులు కూడా స్థానికంగా అందుబాటులో ఉండకపోవడంతో రోగులు తీవ్ర ఇంబందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. సరైన రోగ నిర్ధారణ పరీక్షా కేంద్రం లేక పోవడంతో, ప్రైవేటు కేంద్రాలను రోగులు ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. దీంతో ఆయా కేంద్రాలు రోగ నిర్ధారణ పరీక్షలకు ముక్కుపిండి వసూళ్లు చేస్తూ, పరీక్షలకే జోబులు కాలి చేస్తున్నారన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళల సాదారణ ప్రసవాలను సైతం స్థానిక వైద్యులు ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు నిర్వహించకుండా, ప్రైవేటు ఆసుపత్రిలకు సిఫారసు చేసి పంపుతుండం ఆవేదనకు గురిచేస్తోందన్నారు. ప్రమాదాలు సంభవించి అత్యవసర పరిస్థితుల్లో వైద్యశాలకు బాధితులు వస్తే ఈ వైద్యశాలలో కేవలం ప్రథమచికిత్స మాత్రమే నిర్వహించి, జిల్లా కేంద్రాలకు సిఫారస్ చేస్తున్నట్టు మంత్రికి వివరించామన్నారు. పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు.జనాభా పెరిగినా ఆసుపత్రి స్థాయి పెరగక పోవడమే కాకుండా, అభివృద్ధిలో సైతం పూర్తిగా వెనుకబడి పోవడం విచారకరంగా ఉందన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని బడుగు జీవుల ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాల స్థితి గతులలో సమూల మార్పులను తీసుకవచ్చి అభివృద్ధి బాటలో నడిపించాలని మంత్రిని కోరామన్నారు. పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలను 30 పడకల ఆసుపత్రి స్థాయి నుంచి 100 పడకల స్థాయికి పెంచాలని మంత్రిని కోరామన్నారు. అలాగే ఆసుపత్రిలో సేవలు విస్తృత పరచే ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యశాలకు పూర్తి స్థాయిలో సిబ్బంది నియామకం చూడాలన్నారు. స్థానికంగానే వైద్యులు ఉండి రోగులకు సేవలు అందించే చర్యలను తీసుకోవడమే కాకుండా, అత్యవసర చికిత్సలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. ఇప్పటికైన వెనుకబడిన తమ ప్రాంత ప్రభుత్వ వైద్యశాలపై చొరవ చూపిస్తూ, అభివృద్ధి వైపు నడిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కోరామని గోవర్ధన్ నాయుడు వివరించారు.

# ప్రజల సమస్యలు శాఖపరమైన అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలి

**• ప్రభుత్వ విప్పు , ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్**



**ఓబులవారిపల్లి జనవరి 31(తెలుగు వెలుగు):** ప్రజా సమస్యలు శాఖాపరమైన అధికారులు మండలంలో ఉన్నటువంటి అన్ని రకాల సమస్యలను త్వరితగతిన అధికారులు పూర్తి చేయాలని ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సూచించారు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులను ఉద్దేశించిమాట్లాడుతూ మండలంలో రెవెన్యూపరమైన అన్ని పంచాయతీలలోనూ అలాగే పింఛన్లు ఇంటి స్థలాలు ఆధార్ కార్డులు మార్పిడి గిరిజన కాలనీలలో చిన్న చిన్న సమస్యలను అధికారులు కార్యాలయాలు చుట్టూ తిప్పుకోకుండా వెంటనే పరిష్కరించాలన్నారు అదేవిధంగా ఉపాధి హామీ విద్యుత్ విద్య ఆరోగ్య గ్రామాల్లో మౌలిక సదుపాయాలు తదితర విషయాల గురించి ఉపాధి హామీ పనితీరు రోడ్డు నిర్మాణాలు పనులు పక్కా గృహాల నిర్మాణం పనుల గురించి ఆయన ఆరా తీశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పంది కాళ్ల లక్ష్మీ నరసయ్య ఎంపీడీవో మల్లీ రెడ్డి పి ఆర్ ఏ డి తిప్పన బాలాజీ నరసింహులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మండల అధికారులు

**ఓబులవారిపల్లి జనవరి 31(తెలుగు వెలుగు):** ప్రతి వ్యక్తి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఓబులవారి పులి ఎస్ఐ మహేష్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని జడ్ హెచ్ డి సి సెకండ్ కాలనీలో ప్రజలకు పలు చట్టాల పైన సమీక్ష సమావేశం నిర్వహించి వారి వారి సమస్యలు సానుకూలంగా పరిష్కరించుకోవాలన్నారు అంతే కాకుండా గ్రామాల్లో గొడవలకు తావివ్వకుండా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా ప్రజలు ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు శాంతియుతంగా ఆయా శాఖపరమైన అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు అదేవిధంగా ఎవరైనా చట్ట వ్యతిరే కార్యక్రమంలో పాల్పడినట్లయితే వారి సమాచారాన్ని మాకు తెలియజేస్తే వారి పేర్లు గోపిగా ఉంచుతామన్నారు అనంతరం ఎంపీడీవో మల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే అధికారులు దృష్టికి వచ్చి వినతిల ద్వారా తెలియజేస్తే వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు





# ప్రొద్దుటూరులో శ్రీహరి మెడికల్ షాప్ ప్రారంభం

**ప్రొద్దుటూరు జనవరి 31(తెలుగు వెలుగు):** ప్రొద్దుటూరులో శ్రీహరి మెడికల్ షాప్ ప్రారంభమైందని అన్ని రకాల మందులు లభిస్తాయని షాప్ ఓనర్లు వంశీ, వెంకటేశ్, మేనేజర్ జగదీశ్వర రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక హోమస్పేటలో విశాల్ మార్ట్ ఎదురుగా ఏర్పాటు చేసిన శ్రీహరి మెడికల్ షాప్ ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వారిరువురిని షాప్ నిర్వాహకులు సన్మానించారు.షాప్ ఓనర్లు, మేనేజర్ మాట్లాడుతూ తాము ఇదివరకే తిరుపతిలో 2 బ్రాంచీ లు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం ప్రొద్దుటూరు లో 3వ బ్రాంచీ ఏర్పాటు చేశామని వివరించారు. తమ వద్ద అన్ని రకాల మందు లు అందుబాటులో వున్నాయని, 20 కిలోమీటర్ల లోపు వున్న వారికి ఫ్రీ హోం డెలివరీ సౌకర్యం ఉందని, తమ షాప్ 24 గంటల పాటు అందుబాటులో వుంటుందని వివరించారు. తమ వద్ద లేని మందులను అయినా 24 గంటల లోపు అందిస్తామని తెలిపారు. కావున ప్రొద్దుటూరు, పట్టణ పరిసర ప్రాంతాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అమ్మవారి శాలలో వాసవి కన్యక పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



**యాడికి, జనవరి 31(తెలుగు వెలుగు):** యాడికిలో కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్యులు అందరూ కలసి ఉదయం సుప్రభాత సేవ పంచామృత అభిషేకం,లలితా సహస్రనామావళి, మణిద్వీప వర్ణన హోమాది కార్యక్రమాలు అనంతరం వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు సాయంత్రం ఏడు గంటలకు కుంకుమార్చన రథోత్సవం శుక్రవారం ప్రత్యేక పూజలు మహిళలకు పసుపుకుంకుమ అందించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం యాడికి ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలన్నీ ఘనంగా నిర్వహించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పిచ్చి మొక్కలు తొలగించిన మండల కన్వీనర్ రుద్రమ నాయుడు



**యాడికి,జనవరి 31(తెలుగు వెలుగు):** యాడికి మండలం ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో సర్పంచ్ పందు అనురాధ, ఈ.వో. అశ్వత్థ నాయుడు యాడికి ప్రభుత్వ ఆసుపత్రి ముళ్ళ కంపలతో నిండి ఉండడంతో ఆసుపత్రిలో జె.సి.బి. తో ముళ్ళ కంపలు, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, దడియాల ఆదినారాయణ, తాంద్ర విక్రం, నరసింహ చౌదరి, నీలకంఠ రెడ్డి, డాక్టర్ పరమేష్, హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, 31(తెలుగు వెలుగు):** యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీ ఉన్న అగాపే ఆశ్రమంలో చిక్కేపల్లిలో నివాసం ఉంటున్న గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, భార్య లక్ష్మీ భవాని, తల్లి బయమ్మ వీరి కుటుంబము వారి నూతన గృహ ప్రవేశం శుభ సందర్భముగా అగాపే ఆశ్రమంలోని వారికి మంచి విందు ఏర్పాటు చేశారు. కుటుంబముతో కలిసి ఆశ్రమం లో వారికి అందరికీ అన్నదానం చేశారు.వారి కుటుంబ సభ్యులు చలమా రెడ్డి, వెంకటరామిరెడ్డి, రాజు, కుళ్లాయప్ప, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోనివారంతావారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



# టిడిపికి మైనార్టీలపై కపట ప్రేమ తగదు

**● వైఎస్ఆర్సిపి నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ భాష**

**చెన్నూరు జనవరి 31(తెలుగు వెలుగు):** తెలుగు దేశం పార్టీ మైనార్టీలపై కపట ప్రేమ చూపిస్తున్నదని ఇందులో భాగంగా మైనార్టీలకు ఏదో చేసినట్లు చెప్పుకునేందుకు హజ్ హౌస్ పేరుతో మైనార్టీలను మరోసారి మోసం చేసేందుకు పావులు కదుపుతోందని వైయస్ఆర్సీపీ కమలాపురం నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ భాష అన్నారు. శుక్రవారం ఆయన చెన్నూరు లో మైనార్టీలతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనారిటీ వ్యవహారాల సలహాదారులు మహమ్మద్ షరీఫ్ అహ్మద్ కు మైనార్టీల మీద అమిత ప్రేమ పుట్టుకొచ్చిందని అనుకున్నదే తడవుగా ఆగమేగాలమీద కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తో కలసి హజ్ హౌస్ ను సందర్శించి హడావిడిగా ప్రెస్ మీట్ పెట్టి వైయస్సార్ సిపి నాయకులు పైన అబండాలు వేయడం జరిగిందన్నారు. అసలు మైనార్టీల మీద ప్రేమతో హజ్ హౌసు నిర్మించారా లేక కాసుల కక్కుర్తి కోసం నిర్మించారో తెలియడం లేదన్నారు. జాతీయ రహదారికి అత్యంత తగ్గులో వంక పక్కలో హజ్ హౌస్ నిర్మించడం వల్ల అక్కడ వర్షం వస్తే మోకాళ్లలో నీళ్లు నిలబడడం జరుగుతుందన్నారు. ఈ విషయాలన్నీ తెలుగుదేశం నాయకులకు గాని, లేదా హజ్ హౌస్ నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఇంజనీర్ల కు కానీ తెలియదా అంటూ ఆయన టిడిపి నాయకులను ప్రశ్నించారు. హజ్ హౌస్ ను అంత నాసిరకంగా ఎలా నిర్మించారో, నిర్మించిన కాంట్రాక్టర్ పై ఎందుకు చర్యలు తీసుకోలేదో టిడిపికి నాయకులకే తెలియాలని ఆయన ఎద్దేవా చేశారు. అవన్నీ మరచి హజ్ హౌస్ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఆయన దుయ్యబట్టారు. అసలు హజ్ హౌస్ అనేది ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టుకు అతి సమీపంలో నిర్మించాలనే ఆలోచన టిడిపి వారికి రాకపోవడం బాధాకరమన్నారు. 25 కోట్ల రూపాయలతో హజ్ హౌస్ నిర్మించి మైనార్టీలకు ఏ విధంగా ఉపయోగం లేకుండా హజ్ హౌస్ నిర్మించిన ఘనత టిడిపిదేనని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీల పక్షపాతి కాబట్టి వక్ఫ్ బిల్లును వ్యతిరేకించడం జరిగిందన్నారు. వక్ఫ్ బిల్లుకు తెలుగుదేశం పార్టీ మద్దతు పలకడం ద్వారా బిల్లు ఆమోదం పొంది మైనార్టీలకు తీరని నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు. మైనార్టీల వ్యవహారాల సలహాదారులు షరీఫ్ కు నిజంగా మైనార్టీల మీద ప్రేమ ఉంటే మైనారిటీలకు తీవ్ర తీవ్ర నష్టం కలిగించే వక్ఫ్ బిల్లు గురించి మీడియా ముందుకు వచ్చి ఎందుకు ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో వైఎస్ఆర్సిపి పార్టీ సానుభూతిపరులపై కక్ష సాధింపు చర్యలు తప్ప. ప్రజలకు ఒరిగింది ఏమైనా ఉందా అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తక్షణం హజ్ హౌస్ ను వాడుకలోకి తీసుకువచ్చే విధ చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు అబ్దుల్ రబ్, ఎంపీటీసీ సాదిక్, గ్రామపంచాయతీ వైస్ చైర్మన్ జుమన్ లు పాల్గొన్నారు.



# యురేనియం వ్యర్థాల బాధిత గ్రామాలకు తగు పరిష్కారం చూపాలి

**● అలా కాని పక్షంలో టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంపును అడ్డుకుంటాం ● కేకే కొట్టాల,కనంపల్లి,మబ్బు చింతలపల్లి గ్రామస్తులు ● టెయిలింగ్ పాండ్ వలన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామన్న బాధిత గ్రామల ప్రజానీకం**



**వేముల జనవరి 31(తెలుగు వెలుగు):** యురేనియం వ్యర్థాల వలన అనేక సమస్యలను ఎదుర్కొంటున్న బాధిత గ్రామాలకు తగు పరిష్కారం చూపాలని,అలా కాని పక్షంలో టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంపును అడ్డుకుంటాం పూర్తిస్థాయిలో అడ్డుకుంటామని,కేకే కొట్టాల,కనంపల్లి,మబ్బు చింతలపల్లి గ్రామస్తులు నిరసనలు తెలియజేశారు.శుక్రవారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక కేకే కొట్టాల గ్రామ సమీపంలో ఉన్నటువంటి టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంపు కొరకు పరిశీలన నిమిత్తం వెళ్లేందుకు యురేనియం సంస్థ సీఎండి డాక్టర్ సంతోష్ కుమార్ సత్పాటి రాక మునుపే బాధిత గ్రామాలైన కేకే కొట్టాల,కనంపల్లి,మబ్బు చింతలపల్లి గ్రామస్తులు నిరసనలు తెలుపుటకు సిద్ధమయ్యారు.అయితే విషయం తెలుసుకొన్న యురేనియం సంస్థ సీఎండి డాక్టర్ సంతోష్ కుమార్ సత్పాటి టెయిలింగ్ పాండ్ పరిశీలనకు రాకుండా వెళ్ళిపోయారు.కానీ బాధిత ప్రజల నిరసన తెలుసుకున్న సీఎండీ శుక్రవారం మధ్యాహ్నం బాధిత గ్రామాల ప్రతినిధులను పిలిచి మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా మబ్బుచ్చింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి మరియు బాధిత గ్రామ ప్రజలు మాట్లాడుతూ..గత 15 సంవత్సరాలుగా యురేనియం ప్లాంట్ కోసం భూముల కోల్పోయిన బాధితులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని వారికీ ఇంతవరకు న్యాయం జరగలేదని వారికి ఉద్యోగాలు ఇచ్చి సత్వర న్యాయం అందించాలని సిఎండి సంతోష్ కుమార్ సత్పాటీ ని కోరారు.అనంతరం టెయిలింగ్ పాండ్ సమస్యలపై మాట్లాడుతూ..మబ్బు చింతలపల్లి, కేకే కొట్టాల, కణంపల్లి గ్రామాల ప్రజలు టెయిలింగ్ పాండ్ వల్ల పూర్తిగా నష్టపోయారని వారికి న్యాయం జరిగేంత వరకు టెయిలింగ్ పాండ్ ఎత్తు పనులను పెంచేందుకు వీలులేదని 2018 లో టేలింగ్ పాండు వ్యర్థాల వల్ల నష్టపోయిన మబ్బుచింతలపల్లి, కేకే కొట్టాల,కనంపల్లి గ్రామాల రైతులకు సంబంధించిన సుమారు 78 ఎకరాలకు ఒక్కొక్క ఎకరానికి 69 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం కూడా చెల్లించారని అనంతరం టెల్లింగ్ ఫండ్ ఎత్తు పెంచేందుకు తెలియని అధికారులు సిద్ధం కాగా అప్పుడు మేము మా భూములతో పాటు కేకే కొట్టాల గ్రామాన్ని తీసుకోవాలని నిరసన తెలిపితే అప్పటి సీఎండీ మరియు జిల్లా కలెక్టర్ సమక్షంలో సిఎండి మాట్లాడుతూ టెయిలింగ్ పాండ్ ఎత్తు పనులను అడ్డుకోవద్దని మబ్బుచింతలపల్లి,కణంపల్లి,కొట్టాల గ్రామాలలో నష్టపరిహారం చెల్లించిన భూములతో పాటు కేకే కొట్టాల గ్రామాన్ని ఒక సంవత్సరం కాలంలో పూర్తిస్థాయిలో తీసుకుంటామని హామీ ఇచ్చి టైలింగ్ పాండు ఎత్తును పెంచారని తర్వాత ఆ హామీ గురించి బాధిత గ్రామాలైన మేము ఎన్నిసార్లు అడిగినా, నిరసన తెలిపిన సీఎండి నుంచి గాని యురేనియం అధికారుల నుంచి గాని ఎటువంటి స్పందన లేకపోయిందని ఈ టెల్లింగ్ పాండ్ నిర్మించడం వల్ల చుట్టుపక్కల గ్రామాల త్రాగునీరు వ్యవసాయనీరు పూర్తిగా కలతషితమయ్యాయని దానికి నిదర్శనమే 2019లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చుట్టుపక్కల బోర్లలో నీటిని పరిశీలించి 400 పిపిబి నుంచి 4000 పిపిబి వరకు యురేనియం కంటెంట్ అధికంగా ఉందని నోటీసులు కూడా ఇచ్చిందని అలాగే యురేనియంలో వచ్చే సోడియం సల్ఫేట్ను 2012 నుంచి 2018 వరకు అలాగే టైలింగ్ పాండ్ లోకి వదిలేయడంతో వాటి వల్ల కూడా పూర్తిగా బోరు బావులు కలుషితమయ్యాయని తెలిపారు. తద్వారా పంటలు రావడం లేదని బాధిత గ్రామాల్లో వ్యాధులు ప్రబులుతున్నాయని ఎన్ని మార్లు చెప్పినా కూడా యురేనియం అధికారులలో చలనం లేకుండా పోయిందని సీఎండీకి తెలిపారు. మరల ఇప్పుడు టైలింగ్ పాండ్ ఎత్తును పెంచేందుకు యురేనియం సంస్థ సిద్ధమవుతుందని తెలిసిందని పూర్తిస్థాయిలో బాధితులకు న్యాయం జరిగిన తర్వాతే ఈ ఎత్తును ముందుకు తీసుకెళ్లాలని లేని పక్షంలో పూర్తిస్థాయిలో అడ్డుకొని తీరుతామని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా సిఎండి డా.సంతోష్ కుమార్ శత్పటి బదిలీస్తూ రెండవ టెయిలింగ్ పాండ్ నిర్మించేటప్పుడు దానికి సంబంధించిన భూములతో పాటు కేకే కొట్టాల గ్రామాన్ని పూర్తిగా తీసుకుంటామని ప్రస్తుతానికి ఉన్న టైలింగ్ పాండ్ ఎత్తు మాత్రమే పెంచుతామని తెలపగా బాధిత గ్రామ ప్రజలు ఉన్న టైలింగ్ పాండును ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎత్తు పెంచేందుకు అంగీకరించమని బాధిత గ్రామాలైన కణంపల్లి,మబ్బు చింతలపల్లి భూములతో పాటు కేకే కొట్టాల గ్రామాన్ని పూర్తిస్థాయిలో తీసుకున్న తర్వాతే టైలింగ్ పాండ్ ఎత్తును ప్రారంభించాలని లేనిపక్షంలో ప్రతిఘటన పూర్తిస్థాయిలో ఎదురవుతుందని తేల్చి చెప్పారు.అనంతరం బాధిత గ్రామాల ప్రతినిధులతో కలిసి సీఎండి వినతిపత్రం అందజేశారు.

# ఇప్పటికైనా రుద్రభారతి పేట అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

**● తాహాశిల్దార్ సరస్వతి వినతి పత్రం అందజేసిన టిడిపి నాయకులు**

**చెన్నూరు జనవరి 31(తెలుగు వెలుగు):** రుద్రభారతి పేటలో అక్రమాలు జరిగాయని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వారిపై రెవిన్యూ రికవరీ యాక్ట్ కింద (ఆర్ ఆర్ యాక్ట్) దాదాపు 17 లక్షల రూపాయలు వసూలు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్వయంగా జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ, అటు రెవెన్యూ అధికారులు కానీ, ఇటు పోలీసు అధికారులు గానీ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని టిడిపి నాయకులు పొట్టి పాటి రానా ప్రతాప్ రెడ్డి, గుమ్మల్ల మల్లికార్జున రెడ్డి, షబ్బీర్, సుబ్బా రెడ్డిలు శుక్రవారం తాసిల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. గతంలో రెవిన్యూ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు సంయుక్తంగా రుద్రపారతి పేట లో జరిగిన అక్రమాలపై విచారణ చేసి 25 మంది అక్రమాలకు పాల్పడినట్లు కలెక్టరుకు అలాగే గృహ నిర్మాణ శాఖ అధికారులకు నివేదికలు అందజేయడం జరిగిందన్నారు. కలెక్టర్ స్పందించి వెంటనే 25 మందిపై క్రిమినల్ కేసులు బనయించడమే కాకుండా రెవిన్యూ రికవరీ కింద దాదాపు 17 లక్షల రూపాయలను రికవరీ చేయాలని అటు పోలీసులను, ఇటు రెవిన్యూ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు కూడా దానిపై స్పందన కరువైందని తెలిపారు. ఇది ఇలా ఉండగా అక్రమార్కులు చలరేగి ఇప్పటికీ అక్కడ అక్రమాలకు తెరలెప్పుతున్నారని వారిపై చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలా ప్రభుత్వ స్థలాలను యదేచ్ఛగా ఇష్టం వచ్చినట్లు ఆక్రమించుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఒక్కొక్కరి పేరు పైన నాలుగైదు స్థలాలు ఉన్నప్పటికీ వాటిని ఆధారాలతో సహా అధికారులకు ఇచ్చినప్పటికీ ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారో తెలియడం లేదన్నారు. స్థానిక అధికారులే అక్రమార్కులకు అండదండగా ఉన్నారని అందుకే అక్రమార్కులు వారికి ఇష్టం వచ్చినట్లు దొంగ డిపారాలను సృష్టించి ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారని ప్రజలు అనుకోవడం జరుగుతుందన్నారు. ఇలాగే కొనసాగితే అధికారులపై నమ్మకం పోతుందని వెంటనే అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. తాసిల్దార్ సరస్వతి స్పందిస్తూ దీనిపై విచారణ చేసి దీనికి బాధ్యులైన అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టిడిపి నాయకులకు హామీ ఇచ్చారు.




## 3న శ్రీ మార్కండేయ స్వామి 21వ వార్షికోత్సవం

**ఉరవకొండ జనవరి 31(తెలుగు వెలుగు):** ఫిబ్రవరి మూడో తేదీ సోమవారం శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానంలో 21 వ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ పేర్కొంది. వేడుకల్లో భాగంగా సోమవారం శ్రీ భద్రావతి భావన రుషింద్రుల కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. ఆరోజు ఉదయం 9 గంటలకు సుప్రభాతం, ఏడు గంటలకు గణపతి గో పూజలు నిర్వహిస్తారు. ఉదయం 11:15 నిమిషాలకు మీన లగ్న శుభపుష్కరాంశం నందు పూర్ణాహుతి నిర్వహించి కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తారు. బళ్లారి బైపాస్ రోడ్డు పక్కన భద్రావతి రుసేంద్రుల దేవస్థానం మరియు కళ్యాణ మంటపనిర్మానానికి ఇప్పటికే 19 సెంట్లు పంచాయతీ వారు కేటాయించారు. అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభించారు. సంపూర్ణ నిర్మాణానికి రెండు కోట్ల నిధులు అవసరం. భక్తులు ఆర్థిక వస్తు రూపేనా సహాయ సహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని కమిటీ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

## ఉరవకొండ తాగునీటి ఎద్దడికి చెక్ పెట్టిన మంత్రి పయ్యావుల కేశవ్

**● ఊబందుకున్న పునరుద్ధరణ ● అధికారులను పరుగులు తీయిస్తున్న పయ్యావుల**



**ఉరవకొండ జనవరి 31(తెలుగు వెలుగు):** ఉరవకొండ లో శాశ్వత తాగునీటి పథకానికి పయ్యావుల శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా 22 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు ఉదిరి కొండ నుంచి ఉరవకొండ వరకు పైపులైను పనులను చకచకా సాగిస్తున్నారు. శుక్రవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశాలిచ్చారు. పైపులైను పునరుద్ధరణ పనులతో ఉరవకొండ గ్రామీణ వాసుల తాగునీటి ఎద్దడి తీరనుంది. మంత్రి పయ్యావుల మజాకా అంటూ వేయి నోళ్ల పొగడ్తలతో ముంచెత్తారు.

## శ్రీ లక్ష్మీనరసింహుడికి 4 ఫ్యాన్ల వితరణ



**ఉరవకొండ జనవరి 31(తెలుగు వెలుగు):** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి శుక్రవారం కర్ణాటక చెందిన భక్తులు నాలుగు గోడ ఫ్యాన్లు వితరణ ఇచ్చారు చిత్రదుర్గ్, దావణగేరి కి చెందిన భక్తులు శ్రీమతి సరోజ, మంజూరాజ్, శ్రీమతి అనిత, శ్రీ యశోదర గార్లు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నాలుగు వాల్ ఫ్యాన్ లను భక్తుల సౌకర్యార్థం అందచేశారని దేవస్థాన ఈవో సాకే రమేష్ బాబు తెలిపారు.

## పోలీసులకు ఫైరింగ్ ప్రాక్టీస్

**జగిత్యాల, జనవరి 31(తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లాలో పని చేస్తున్న పోలీసులకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ లో శుక్రవారం ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయిం చారు. వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బంది కి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను ఎస్పీ అశోక్ కుమార్ సందర్శించారు. అనంతరంఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ శిక్షణలో డీఎస్పీలు రఘు చందర్, రాములు, రంగ రెడ్డి పాల్గొన్నారు.



# చీని తోటల పొలుసు పురుగు, వేరు కుళ్ళు నివారణకు చర్యలు

**కడప రూరల్ జనవరి 31(తెలుగు వెలుగు):** వై.యస్.ఆర్. జిల్లా లో చీని 62,549 ఎకరాలలో సాగులో ఉంది. గత రెండు సంవత్సరాలుగా కొన్ని ప్రాంతాలలో చీని తోటలు ఎండిపోయి, చనిపోవడం జరుగుతోంది. గతంలో 2,3 పర్యాయాలు శాస్త్రవేత్తలు చీని తోటలను పరిశీలించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది.ఉద్యాన శాఖ అధ్వర్యంలో పులివెందుల, లింగాల, సింహాద్రిపురం మండలాల పరిధిలో రైతు సేవా కేంద్రాల ద్వారా చీని రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినద ప్రస్తుత పరిస్థితులలో సింహాద్రిపురం మండలంలో చీని తోటలు చనిపోవడం ఎక్కువగా జరుగుతుంది. దీనికి ముఖ్యంగా కారణాలు: భూగర్భ జలాలు పెరగడం, కరెంటు ఉన్నంత సేపు డ్రిప్ పద్ధతి ద్వారా నీరు వదలడం, ఊటలు (జౌరులు) ఎత్తడం కారణంగా, తేమ ఆరక పోవడం వలన మురియు బెలుకు (సున్నంతో కూడిన పదార్థాలు) (తేమ పట్టి ఉంచడం కోరకు) వేయడం వలన జంబేరి రూట్ స్టాక్ వాడటం వలన వేరుకుళ్ళు అశించి చీని చెట్లు చనిపోవడం జరుగుతున్నది.ఇది ముఖ్యంగా 10-15 సం౹ల వయస్సు పై బడిన తోటలలో జులై నుండి ఫిబ్రవరీ మాసాలలో. ఈ ఉధృత్తి ఎక్కువగా కనపడుతుంది. దీనితో పాటు పొలుసు పురుగు, బంక తెగలు కూడా కనబడుతుంది.పై సమస్యలను చీని తోటలలో నివారించడానికి రైతులు తీసుకోవలసిన నివారణ చర్యలు చెపట్టవలెను 1. చీని చెట్లు దెబ్బ తినకుండా ఉండాలంటే రోజుకు 60 లీటర్ల మించి నీరు పెట్టకూడదు.2. వేరుకుళ్ళు కనిపించిన తోటలలో కాపర్ ఆక్సీక్లోరైడ్ 1 లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున కలుపుకొని చెట్లు మొదళ్ళలో ఒక్కోక్క చెట్టుకు మందు కలిపిన ద్రావణాన్ని 20 లీటర్లు పోసుకోవాలి 3. పొలుసు పురుగు, బంక తెగలు ఎక్కువగా ఉండడం వలన చెట్లు త్వరగా చనిపోతున్నాయి. వీటి నివారణకు గోనె సంచితో కాండం లేదా చెట్లు బెరడు పై బాగా రుద్దాలి. తరువాత భూప్రోఫేజైన్ 2 మి.లీ 1 లీటరు నీటికి మరియు బెనోల్ ఆయిల్ ఒక లీటర్ నీటిని 10 మి.లీ . చొప్పున కలుపుకొని పిచికారి చేసుకున్నట్లయితే పొలుసు పురుగు శాశ్వతంగా నివారించవచ్చు. ట్రైకోడెర్మా మరియు సూడోమోనస్ (ద్రావణాన్ని సంవత్సరానికి రెండు సార్లు భూమిలో వేసుకున్నట్లయితే వేరు కుళ్ళు రోగాన్ని శాశ్వతంగా నివారించవచ్చని శాస్త్రవేత్తలు వివరించడం జరిగినది.4. రంగపూర్ లైమ్ రూట్ స్టాక్ గా వాడిన చీని మొక్కలను మత్రమే రైతులు నాటుకోవాలి. ఇది వేరుకుళ్ళు తెగులను, బంక తెగులను తట్టుకోగలదు.పైన సూచించిన జాగ్రత్తలు మరియు నివారణా చర్యలు పాటించవలసినదిగా జిల్లా ఉద్యాన అధికారిణి యస్. యస్.వి. సుభాషిణి తెలపడం జరిగింది.

# పెండింగ్ కేసులను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప జనవరి 31(తెలుగు వెలుగు):** జిల్లాలోని పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని లా ఆఫీసర్స్,రెవెన్యూ అధికారుల ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్లో పెండింగ్ కేసులపై లా ఆఫీసర్స్ తో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,లా ఆఫీసర్స్,ఆర్డీవోలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.తాహసిల్దార్ల స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసుల వెంటనే సమీక్ష చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. కేసులకు సంబంధించి పూర్తి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా లా ఆఫీసర్స్ తో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు.ప్రతినెల చివరి శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కడప ప్రభుత్వ ప్లీడర్ శివశంకర్ రెడ్డి, ప్రొద్దుటూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ పవన్ కుమార్ రెడ్డి, బద్వేల్ అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ సూర్యనారాయణ రెడ్డి, మైదుకూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ నరసింహ శర్మ, బద్వేల్ ఆర్టీవో చంద్రమోహన్, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హొటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్...

**కరీంనగర్ టౌన్,జనవరి 31(తెలుగు వెలుగు):** నేడు కరీంనగర్ లో మానేరు చేపల విందు హొటల్ ప్రారంభోత్సవం లో పాల్గొని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించిన తే సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. మంచి నాణ్యత, శుభ్రతను పాటించి వ్యాపారంలో ఉన్నతంగా రాణించాలని ఈ సందర్భంగా హొటల్ నిర్వాహకులకు తెలియజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కోరిన సమాచారం ఒకటి.. ఇచ్చిన సమాచారం మరొకటి

**● సమాచార హక్కు చట్టానికి తూట్లు**



**ఉరవకొండ జనవరి 31(తెలుగు వెలుగు):** సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుడు కోరిన సమాచారం ఇవ్వకుండా ఓ పౌర సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించారు. తప్పుడు సమాచారం అందించిన పౌర సమాచార అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుని కచ్చితంగా నిజ సమాచారాన్ని అందజేయాలని కోరుతూ బాధిత దరఖాస్తుదారుడు, అప్పీలుదారుడైన కురువ లక్ష్మీనారాయణ సంబంధిత ఆర్పీలు అధికారి గుంతకల్ రెవిన్యూ డివిజనల్ అధికారికి పంపిన ఆర్పీలు దరఖాస్తులు పేర్కొన్నారువివరాలు ఇలా ఉన్నాయి. విడపనకల్ మండలం పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కురువ లక్ష్మీనారాయణ మండల పరిధిలోని వేల్పుమడుగు గ్రామానికి చెందిన సర్వే నంబర్ 323 డీ 2 భూ విస్తీర్ణం 1.78 ఎకరాలు అలాగే సర్వే నంబర్ 332 ఈలో భూ విస్తీర్ణం 0.89 ఎకరాల భూమికి సంబంధించిన భూ దస్తావేజుల ధ్రువీకరణ పత్రాలు తనకు సమర్పించాలని కోరుతూ తేదీ27-12-2024 నాడు సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు.అయితే విడపనకల్ మండల పౌర సమాచార అధికారి దరఖాస్తుదారునికి 25.1-25 తేదీనాడు ఎండార్స్మెంట్ పంపుతూ అందులో అసత్య సమాచారాన్ని పొందుపరిచారు. 323 సర్వేనెంబర్ కు బదులు 33 23 సర్వే నంబర్ ని తప్పుగా పేర్కొన్నారు. ఈ సర్వే నంబరే లేదు. పైగా భూతస్థాగేజల ప్రతులు ఎండార్స్మెంట్ వెంబడి జతచేసినట్లు పేర్కొన్నారు. దీంతో దరఖాస్తుదారుడు ఖంగు తిన్నాడు. అడిగింది ఒకటైతే ఇచ్చింది మరొకటి అని పొంతనలేని సమాచారం అన్నారు. దీనిపై దరఖాస్తుదారుడు స్పందిస్తూ అప్పిలు దారులైన రెవెన్యూ డివిజనల్ అధికారి గుంతకల్ వారికి సహ చట్టం సెక్షన్ 19(1) ప్రకారం అప్పీలు చేసుకున్నట్లు బాధితుడు కురువ లక్ష్మీనారాయణ తెలిపారు.సమాచార చట్టాన్ని ఉల్లంఘించి అసంబద్ధ నిజాలతో, తప్పుడు సమాచారం పంపినందుకు భారతీయ శిక్షాస్మృతి మేరకు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ అప్పిలు దరఖాస్తులో కురువ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

# జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల బంధు విజయవంతం: విద్యార్థి నారాయణో హరి



**ఉరవకొండ జనవరి 31(తెలుగు వెలుగు):** విద్యార్థుల ఫీజుల వసూళ్ల వేధింపులో నారాయణ కళాశాల విద్యార్థిని హరీమనిపించారు. దీన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలను ఐక్య విద్యార్థి సంఘాల నేతలు శుక్రవారం బందుకు పిలుపునిచ్చాయి. బంధు విజయవంతమైంది. కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు బనాయించి, తక్షణమే కళాశాల అల్లా అధినేత మంత్రి నారాయణను పదవి నుంచి భర్త రఫ్ చేయాలని అనంతపురం నగరంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు నిరసనల ర్యాలీలు చేశారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా విద్యార్థుల ప్రయోజనాలకు శూన్యంగా మారారని అభివర్ణించారు. అనంతపురం కరువు జిల్లా అని వారు పేర్కొన్నారు. పేద విద్యార్థులను ఫీజుల కోసం జలగల్లా పీక్కుతింటున్నారని చివరికి చావుకు కారణభూతులయ్యారని విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. యాజమాన్య నిరంకుశ ధోరణులను అన్ని విద్యాసంఘాలు ముక్తకంఠంతో ఖండించాయి. నారాయణ ను మంత్రి పదవి నుంచి తొలగించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగితే చలో అమరావతి కార్యక్రమానికి పిలుపుమేస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్ ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వీ, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ వి ఎన్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ చందు మంజు నాని సమీర్ సాయి కార్తీక్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు సోము చంద్ర సాయి మరియు ఐక్య విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మీ సేవలు చిరస్మరణీయం

**● సిబ్బంది పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో**

**అదనపు ఎస్.పి (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు**

**కడప జనవరి 31(తెలుగు వెలుగు):** దాదాపు 35 సం.ల పాటు అంకిత భావంతో పోలీసు శాఖ కు అందించిన సేవలు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అదనపు ఎస్పీ(అడ్మిన్) కె. ప్రకాష్ బాబు పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో జనవరి నెలాఖరు న పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను అదనపు ఎస్.పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్.పి మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధత తో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకుని కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వర్తించడం మామూలు విషయం కాదన్నారు. పదవీ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబ సభ్యులేనని, ఎలాంటి సమస్య వచ్చినా తమను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఐలు టైటస్, శివరాముడు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బంద్ ఉరవకొండలో విజయవంతం

**● ఎస్ఎఫ్ఐ ఉరవకొండ మండల కార్యదర్శి హరూన్ రషీద్**





**ఉరవకొండ జనవరి 31(తెలుగు వెలుగు):** అనంతపురం నగరంలో నారాయణ విద్యాసంస్థలలో గత 11 రోజుల కిందట ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి కళాశాల భవనం పైన నుంచి దూకి మరణించడం జరిగింది. తక్షణమే నారాయణ కళాశాల యాజమాన్యాల క్రిమినల్ కేసులు నమోదు చేయాలని శుక్రవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్ పిలుపుఇవ్వడం జరిగింది అందులో భాగంగానే ఉరవకొండ పట్టణంలో ప్రైవేట్ విద్యా సంస్థలన్నీ బంద్ చేయడం జరిగింది. ఉరవకొండ మండల కార్యదర్శి . హరూన్ రషీద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలలో లక్షల రూపాయలు ఫీజులు దండుకొని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలకు చేర్పిస్తే విద్యార్థులకు మంచి విద్యను అందించి ఒక ఉన్నత స్థానంలో మా బిడ్డలు చేరుతారని ఆశతో కళాశాలకు చేర్పిస్తే నారాయణ విద్యాసంస్థల యాజమాన్యులు తీరు మాత్రం విద్యార్థులు ప్రయోజకులు చేయకుండా వారి శవాలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్నారని మండిపడ్డారుఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్థిక శాఖ మంత్రి వైద్యశాఖ మంత్రి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ముగ్గురు కూడా ఈ జిల్లాలో ఉన్నప్పటికీ నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థి చనిపోతే ఇంతవరకు ఈ సంఘటన పైన నోరు మెదపకుండా తమ మంత్రివర్గంలో ఉన్న మంత్రి నారాయణ విద్యా సంస్థల యాజమాన్య కాబట్టి ఇంతవరకు నారాయణ విద్యాసంస్థల పైన రాష్ట్ర ప్రభుత్వం గానీ విద్యాశాఖ మంత్రి గాని జిల్లాలో ఉన్న ముగ్గురు రాష్ట్ర మంత్రులు గాని స్పందించకుండా వెనకేసుకొచ్చేటువంటి దానిలో నిమగ్నమయ్యారని తూర్పారబట్టారు.జిల్లాలో ఉన్నటువంటి ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ నారాయణ విద్యాసంస్థలు ఇస్తున్న కాసులకు కక్కుర్తి వడి విద్యార్థి చనిపోయినప్పటికీ ప్రభుత్వ నిబంధనలు పాటించకపోయినప్పటికీ ఇంతవరకు ఆ కళాశాలలో ఏం జరిగిందని నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించకుండా వారికి వత్తాసుగా జిల్లాలో పనిచేస్తా ఉన్నారు తక్షణమే ఆర్ఐఓ వెంకటరమణ నాయకులు సస్పెండ్ చేయాలి.. కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన బంధు విజయవంతమైంది నారాయణ విద్యా సమస్యల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు బంధు కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షుడు నందు, ఉపాధ్యక్షుడు రాజేష్, సిద్దు, నాయకులు కార్తీక్, హనుమంతు, ఆసిఫ్, తరుణ్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పులివెందులనుంచి కాశీ మహా పాదయాత్ర ప్రారంభం



**పులివెందుల జనవరి 31(తెలుగు వెలుగు):** పులివెందులలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం నుంచి ఫిబ్రవరి 01 తేదీన ఉదయం 3-30 నిమిషములకు కాశీ మహా పాదయాత్ర ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాశీ మహా పాదయాత్ర నిర్వాహకులు పులివెందుల కు చెందిన శ్రీ మద్భగవద్గీత ధర్మ ప్రచార సమితి మాజీ కార్యదర్శి, సలహాదారులు మాదూరు వెంకట శేషయ్య పేర్కొన్నారు. ఈ కాశి మహా పాదయాత్రలో తనతోపాటు పులివెందులకు చెందిన రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు ఇరగం రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కసునూరు చెందిన శివయ్య గారి సాంబశివారెడ్డి, ఎర్రగుంట్ల కు చెందిన వడునూరు రవికుమార్ రెడ్డి, తొండూరు మండలం మదూరుకు చెందిన గొల్లపల్లి శ్రీనివాసులు ,ఎల్లనూరు మండలం పాత పల్లెకు చెందిన మిద్దె నారాయణరెడ్డి, తొండూరు మండలం తోదేవారిపల్లెకు చెందిన మోపురి శ్రీకాంత్ పలువురు భక్తులు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఈ యాత్ర దాదాపుగా 45 రోజులపాటు కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ పాదయాత్ర పులివెందులలో ప్రారంభమై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మీదుగా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు, తెలంగాణలోని హైదరాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్రలోని నాగపూర్ , మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ మీదుగా కొనసాగుతుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ- దేశ రక్షణ, "ప్రపంచ శాంతి కోసం" ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. పాదయాత్రలో పాల్గొన్నడానికి చాలామంది భక్తులు ఉత్సాహం చూపించారని , అయితే వారికి పాదయాత్రలో పాల్గొనడానికి అవసరమైన వసతి సౌకర్యాలు కూడా కల్పించడం జరుగుతుందని వివరించారు. మరి కొంతమంది భక్తులు తమతో మార్గమధ్యంలో పాదయాత్రలో పాల్గొనేందుకు తమ అంగీకారం తెలియజేశారన్నారు. మరిన్ని వివరాల కోసం 9440223485 అనే నెంబర్కు సంప్రదించాలని కోరారు.

# గాలి నాణ్యతా ప్రమాణాలను పెంపొందించాలి: జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**కడప టౌన్ జనవరి 31(తెలుగు వెలుగు):** కడప నగరంలో గాలి నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో "నేషనల్ క్లీన్ ఎయిర్" కార్యక్రమం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో గాలి నాణ్యత ప్రమాణాలను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించి కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి సూచించిన ఆదేశాలను పాటిస్తూ కార్యాచరణ చేపట్టాలన్నారు. నగరంలో రోడ్లకు ఇరుప్రక్కల విస్తృతంగా మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. గాలిలో ధూళి కణాలు లేకుండా ప్రజలు స్వచ్ఛమైన ప్రాణ వాయువును స్వేచ్ఛగా పీల్చుకునేలా చూడాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్, సూచిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనాల రద్దీని అరికడుతూ.. శబ్ద, వాయు కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా కాలుష్య నియంత్రణ ప్రాంతీయ అధికారి సుధ కురబ,ఏ ఈ అనిల్ కుమార్ రెడ్డి, జీఎం డిఐసి చంద్ బాషా, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు, డీఎస్ఓ,మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చెన్నకేషవ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ అంటే..... ప్రజల నడ్డి విరచడమేనా ?

బడ్జెట్ అంటే పన్నులతో పీక్కు తినడం అన్న భావన రూఢీ అయ్యింది. ఎక్కడి నుంచి ఏ రూపంలో ఎంత వసూలు చేయవచ్చో అన్న లెక్కలు కట్టి..దానికి కొంత జోడించి...కొన్ని పనులను కొంత కేటాయింపులు చేసి చూపడమే బడ్జెట్. ఈ లెక్కల ప్రకారం వచ్చే ఆదాయానికి, చెల్లించే ఖర్చులకు లెక్కల పొంతన కుదరాలి. నిజానికి ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని దేశాన్ని నడపడానికి ఉపయోగించాలి. జీతాలు, ఆస్పత్రులు, విద్యా, రైలు, రోడ్డు తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలి. అంతేగానీ ఉచితపథకాలతో దుబారా చేయరాదు. పన్నులు కూడా హేతుబద్దంగా ఉండాలి. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు ఉంటే...వారు పన్నులు కట్టలేని దుస్థితి ఏర్పడుతుంది. ఇకపోతే ప్రజలు సంపాదించు కున్న డబ్బుల్లో నేరుగా 30 శాతం ప్రభుత్వం లాగేసుకుంటుంది. ఉద్యోగుల నుంచి కూడా టిడిఎస్ ద్వారా నేరుగా లాగేసుకుంటుంది. అంటే మనం ఎంత సంపాదించినా ముందుగా 30శాతం బొక్క పెట్టుకోవాల్సిందే. అలాగే మనం పెట్టుకునే ఖర్చులకు లెక్కలు చెప్పుకోవాలి. ఇలా ఏటా మన సంపాదన నుంచి కాబూలీవాల వడ్డీలాగా చెల్లించుకోవాల్సిందే. తేడా వస్తే ప్రభుత్వం వారు దాడి చేసి, కేసులు పెట్టి వేధించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలా మన ఆర్థిక చట్టం నిర్దేశించుకున్నాం. అందుకే ఇన్‌కమ్ ట్యాక్స్ అనగానే ఉద్యోగులు, వ్యాపారులు భయపడుతుంటారు. నిజానికి ఇలాంటి భయాలు లేని ఆదాయపు చట్టం రావాలి. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వాటిని ఎలాగే కంట్రోల్ చేయడం లేదు. కనీసం పన్నుల భారం అయినా తగ్గుతుందా అంటే అదీ ఉండడం లేదు. కట్టిన డబ్బులతో అధికారంలో ఉన్న నేతలు వారి జల్సాలకు ఎక్కువగా వినయోగిస్తున్నారు. మంత్రులు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు కూడా మనం చెల్లించే పన్నుల నుంచే జీతభత్యాలు చెల్లించాలి. ఉద్యోగులకు కూడా జీతాలు, పెన్షన్లు కూడా ఇందులో నుంచే ఇవ్వాలి. ఇవి గాకుండా దేశంలో ఏ పని చేపట్టాలన్నా ఇందులో నుంచే ఖర్చు చేయాలి. ఇవన్నీ సమతూకం పాటించేలా, లెక్కలు బేరీజు వేసుకుని బడ్జెట్ రూపొందిస్తారు. ఈ క్రమంలో దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.ఫిబ్రవరి 1న అంటే శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఏటాలాగానే పేద, మధ్యతరగతి ప్రజలు తమకు చేకూరే లబ్ది గురించి ఎంతో ఆశగా




ఎదురుచూస్తున్నారు. అయితే చాలా మందికి బడ్జెట్ లెక్కలు పెద్దగా అర్థం కావు. బడ్జెట్‌లో దేనికి పెంచారు..దేనికి తగ్గించారు అని చూస్తుంటారు. సిగరెట్లు, మద్యం వంటి వాటికి ఏటా పన్నుపోటు తప్పదు. ఎలక్ట్రానిక్స్ తదితర దిగుమతి వస్తువలపైనా సుంకాలు పెంచుతూనే ఉంటారు. ఇలా పత్రికల్లో వచ్చిన, లేదా టీవీల్లో వచ్చిన వార్తల ఆధారంగా ప్రజలు బడ్జెట్ గురించి బేరీజు వేసుకుంటారు. తమ జేబులకు ఎంత చిల్లు పడబోతున్నదో లేక్కలేసుకుంటారు. స్థూలంగా చెప్పాలంటే బడ్జెట్ ఇదే. కొన్ని ప్రధాన అంశాలపై దృష్టి పెట్టగలిగితే బ్జడెట్ గురించి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. వాటిలోని గణాంకాలను అర్థం చేసుకోగలిగితే ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందు కు దేనిపై దృష్టి పెట్టాలో అర్థమవుతుంది. రుణాలు కాకుండా ప్రభుత్వ మొత్తం ఖర్చులు దాని ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఆర్థికలోటు ఏర్పడుతుంది. అప్పులు తెచ్చి వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకూ ఉంటుంది. ఇందులో రాబడి ఎంత..ఖర్చులు ఎంత అన్నది లెక్కలు వేస్తారు.బడ్జెట్లో ఆర్థికలోటును జీడీపీలో 4.9 శాతంగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది.

దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లోటుపై కేంద్రం ఏం చెప్తుందోనని మార్కెట్ వర్గాలు ఆసక్తిగా ఎదరుచూస్తున్నాయి. అంవటే ఈ లోటు ఎలా పూర్తి చేస్తారన్నదే ఇక్కడ ప్రశ్న. అందుకు పన్నులు వేయడం వంటివి ప్రధానంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక లోటును తీర్చుకునేందుకు పలు రకాలుగా రుణాలు సేకరిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం స్థూల రుణ బడ్జెట్ రూ. 14.01 లక్షల కోట్లుగా ఉంది. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్థూల రుణ బ్జడెట్ గురించి మార్కెట్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేంద్రం పన్నుల ద్వారా ప్రభుత్వ నిర్వహణకు అవసరమయ్యే ఆదాయం సమకూర్చుకుంటుంది. 2024-25 బ్జడెట్‌లో స్థూల పన్ను ఆదాయాన్ని రూ.38.40 లక్షల కోట్లుగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.22.07 లక్షల కోట్లు, పరోక్ష పన్నుల ద్వారా రూ.16.33 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం రూ.11.1 లక్షల కోట్లుగా కేంద్రం అంచనా వేసింది. అయితే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 2024 మొదట్లో ఖర్చులు బాగా నెమ్మదించాయి. దీనికి ఎన్నికల కోడ్ కారణమనే చెప్పొచ్చు. కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో మూలధన వ్యయం ప్రకటనపై ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది కేంద్రం వివిధ పథకాలు, అభివృద్ధి పనుల కింద ఎంత ఖర్చు చేయనుందో బడ్జెట్ సమావేశాల్లో తెలియనుంది. 2024లో సాధారణ ప్రభుత్వ రుణం- జీడీపీ నిష్పత్తి 85 శాతం ఉండగా.. అందులో ఒక్క కేంద్ర ప్రభుత్వ రుణమే 57 శాతంగా ఉంది. నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్ ప్రసంగంలో 2026-27 నుంచి జీడీపీలో ద్రవ్యలోటు తగ్గించేందుకు నిరంతరం ప్రయత్ని స్తామని చెప్పిన విషయం తెలిసిందే. స్తు, సేవల పన్ను అంటే జీఎస్టీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.62 లక్షల కోట్లకు చేరుకుంటుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. కావున 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీఎస్టీ రాబడి భారీగానే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారతదేశ జీడీపీ వృద్ధి రేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 10.5 శాతంగా కేంద్రం అంచనా వేసింది. కాకపోతే వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని ఆర్థిక పండితులు చెబుతున్నారు. అయితే జివిఎస్టీ పన్నులు తలకు మించిన భారంగా ఉన్నాయి. హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ లాంటి వాటిపైనా 18శాతం జివిఎస్టీ విధించడం వల్ల సామాన్యులు గగ్గోలు పెట్టినా కేంద్రం పట్టించుకోలేదు. మొత్తంగా పన్నుల హేతుబ్ధీకరణతో పాటు, ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేసినప్పుడే ప్రజలకు ఊరట కలుగుతుంది. అలాగే ధరల స్థిరీకరణకు చర్యలు కూడా అవసరం. ఈ రకమైన చర్యలు లేకుండా ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు.

---




## ట్యాక్స్ ఫ్రీ రాష్ట్రంగా సిక్కిం

**• అక్కడ ఆదాయపు పన్ను వర్తించదు • ఎంత సంపాదించుకున్న నో ట్యాక్స్**

న్యూఢిల్లీ,జనవరి31(ఆర్ఎన్ఎ): రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్ను కూడా ఒక అంశం కావడంతో దీనిపై ఎలాంటి నిర్ణయాలు ఉంటాయన్న దానిపై ఉద్యోగుల్లో ఏటా ఆశలు ఉంటాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. టాక్స్ శ్లాబ్‌లు, మినహాయింపులపై ఎలాంటి ప్రకటన వస్తుందోనని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఆదాయ పన్ను గురించి పట్టింపే లేని రాష్ట్రం మన దేశంలోనే ఒకటి ఉంది. ఎందుకంటే, ఆ రాష్ట్రంలో ఆదాయ పన్ను 100శాతం రద్దయింది. ఆ రాష్ట్రం.. 'సిక్కిం' ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఎనిమిదో బ్జడెట్ సమర్పణకు సిద్ధమయ్యారు, ఫిబ్రవరి 01 శనివారం రోజున కేంద్ర బ్జడెట్ 2025ను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో, భారతదేశంలోని ఏకైక పన్ను రహిత రాష్ట్రమైన సిక్కిం ఇప్పుడు హెడ్‌లైన్స్‌లోకి వచ్చింది. ఆదాయ పన్ను చట్టంలోని ఆర్టికల్ 371(ఈ) కింద, సిక్కిం నివాసితులు పూర్తి ఆదాయ పన్ను మినహాయింపును పొందుతారు. 1975లో, ఇండియన్ యూనియన్‌లో సిక్కిం రాష్ట్రం విలీనమైన సమయంలో, భారత ప్రభుత్వంతో ఈ రాష్ట్రం ప్రత్యేక ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం సిక్కిం ప్రజలకు పన్ను చెల్లింపు నుంచి మినహాయింపు లభించింది. ఈ ప్రత్యేక హక్కు అక్కడి ప్రజల ఆదాయాన్ని పెంచుతోంది .. పెట్టుబడులను ఆకర్షిస్తోంది. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల మాదిరిగా కాకుండా, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను నుంచి 100 శాతం మినహాయింపు పొందారు, రూ.కోట్ల సంపాదించినా ఒక్క రూపాయి కూడా పన్ను కట్టక్కరలేదు. ఈ పన్ను రహిత ప్రత్యేకత సిక్కిం ఆర్థిక వృద్ధిని వడివడిగా నడిపిస్తోంది. పర్యాటకం, వ్యవసాయం / చిన్న వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తోంది. సిక్కిం సబ్జెక్ట్స్ రెగ్యులేషన్ 1961 కింద 'సిక్కిమీస్' గా గుర్తింపు పొందిన అందరు వ్యక్తులు.. తాము సంపాదించే వడ్డీ రాబడి, డివిడెండ్‌లతో సహా ప్రతి రూపాయి ఆదాయంపైనా పూర్తి పన్ను మినహాయింపు పొందుతారు. సిక్కిం ప్రజలకు లభించే ఈ ప్రత్యేక హక్కుకు భద్రత కూడా కల్పించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 (ఈ) / ఆదాయ పన్ను చట్టం 1961లోని సెక్షన్ 10 ద్వారా ఈ మినహాయింపునకు రక్షణ ఏర్పాటు చేశారు. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల ప్రజలు ఒక పరిమితిని దాఖలు చేయడానికి, సాధారణంగా, జులై 31 చివరి తేదీగా ఉంటుంది. అయితే, సిక్కిం నివాసితుల ఆదాయం రూ.కోట్లకు చేరుకున్నప్పటికీ వాళ్లకు ఇన్‌కమ్ టాక్స్ రూల్స్ వర్తించవు. కాబట్టి, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను పత్రాలను కూడా సమర్పించాల్సిన అవసరం లేదు, ఐటి దాఖలు నుంచి మినహాయింపు పొందారు. ఆదాయ పన్ను చెల్లింపు మినహాయింపు మాత్రమే కాదు.. మార్కెట్ రెగ్యులేటర్ 'సెబీ', సిక్కిం నివాసితులకు పాన్ కార్డ్ అంశంలోనూ ప్రత్యేక మినహాయింపు ఇచ్చింది. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు షేర్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలంటే పాన్ కార్డ్ కచ్చితంగా అవసరం. ఈ విషయంలో సిక్కిం ప్రజలకు మినహాయింపు ఉంది. వాళ్లు పాన్ కార్డ్ లేకుండా కూడా స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు.

## గజిబిజిగా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్




**• రెండు విధానాలతో చెల్లింపు దారుల్లో గందరగోళం • సరళీకరణ కోసం దేశ ప్రజల ఎదురుచూపు**

**న్యూఢిల్లీ,జనవరి31:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ను, ఫిబ్రవరి 1న, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సమర్పించబోతున్నారు. ఈ బడ్జెట్ లో, కేంద్ర ప్రభుత్వం, దేశ ఆర్థిక విధానాల బ్లూప్రింట్‌ను వెల్లడిస్తుంది. పన్ను చెల్లింపుదార్లు ఈసారి బడ్జెట్ పై అధిక అంచనాలతో ఉన్నారు. పన్ను రేట్లు, రాయితీలు / మినహాయింపులపై ప్రకటనల కోసం ఎదురు చూస్తున్నారు. పాత ఆదాయ పన్ను విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి ప్రకటించవచ్చున్న చర్చ కూడా జరుగుతోంది. గత కొన్నేళ్లుగా, భారతీయ పన్నుల విధానంలో చాలా కీలక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం, మన దేశంలో రెండు ఆదాయ పన్ను వ్యవస్థలు ఉన్నాయి. సంప్రదాయంగా వస్తున్న పాత పన్ను విధానానికి ప్రత్యామ్నాయంగా, 2020లో, కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ డేటా ప్రకారం, ఆదాయ పన్ను పత్రాలు దాఖలు చేస్తున్న వ్యక్తిగత పన్ను చెల్లింపుదార్లలో 73 శాతం మంది కొత్త పన్ను విధానాన్ని అనుసరిస్తున్నారు. ఆదాయ పన్ను చట్టంలో సెక్షన్ 80అ కింద, రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులను మీ మొత్తం ఆదాయం నుంచి తీసివేయవచ్చు. తద్వారా పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం తగ్గుతుంది. ఉదాహరణకు, మీ ఆదాయం రూ.6 లక్షలు / మీరు రూ. 1.5 లక్షలను 80అ కింద పెట్టుబడి పెడితే, పన్ను పరిధిలోకి వచ్చే మీ ఆదాయం రూ.4.50 లక్షలు అవుతుంది, మీరు పను చెల్లించాల్సిన అవసరం లేదు. వార్షికాదాయం రూ. 6.50 లక్షల వరకు ఉన్నా మీరు పన్ను నుంచి పూర్తి మినహాయింపు పొందవచ్చు. రూ. 5 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదు / సెక్షన్ 80అ కింద రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడిపై మినహాయింపు లభిస్తుంది. అంటే మీ రూ. 6.50 లక్షల ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండదు.పాత పన్ను విధానంలో స్లాబ్ రేట్లు ప్రకారం రూ. 2.50 లక్షల వరకు ఆదాయంపై పూర్తిగా పన్ను మినహాయింపు ఉంది. రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల మధ్య ఆదాయంపై 5 శాతం పన్ను, రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల మధ్య ఆదాయంపై 20శాతం పన్ను, రూ. 10 లక్షల కంటే ఎక్కువ ఆదాయంపై 30శాతం పన్ను, సీనియర్ సిటిజన్ (60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు) కొన్ని అదనపు తగ్గింపులు పొందవచ్చు. పాత పన్ను విధానంలో, మీ ఖర్చులను లెక్కించడంలో మీకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మీ ఆదాయాన్ని ప్లాన్ ప్రకారం ఖర్చు చేస్తే, పన్ను ఆదా చేయడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. కానీ ఇది సంక్లిష్టమైన పక్రియ / అందరికీ సులంభంగా అర్థం కాదు. కొత్త వ్యవస్థలో పన్ను దాఖలు చేయడం సులభం. ఇందులో మీరు ఎలాంటి పెట్టుబడి లేదా వ్యయానికి సంబంధించిన లెక్కలు సమర్పించాల్సిన అవసరం లేదు. పాత విధానంలో, మీ పెట్టుబడులు / ఖర్చుల వివరాలు ఇవ్వాలి, ఇది కొంచెం గజిబిజిగా ఉంటుంది. పన్ను రేట్లు - పాత విధానంలో, పన్ను రేట్లు కొంచెం ఎక్కువగా ఉన్నాయి. కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉండగా, రూ. 3 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదు, రూ. 6 లక్షల వరకు ఆదాయంపై కేవలం 5శాతం పన్ను మాత్రమే. ప్లెక్సిబిలిటీ- పాత విధానంలో, వివిధ పెట్టుబడులు / ఖర్చుల ద్వారా పన్నును తద్వారా మీ ఆదాయాన్ని ఆదా చేసుకోవచ్చు. కొత్త వ్యవస్థలో ఈ సౌలభ్యం లేదు. కానీ. పన్ను స్లాబ్‌లలో తగ్గింపు కారణంగా పన్ను తక్కువ పడుతుంది. మీ ఆదాయం, ఖర్చులు / పెట్టుబడి పద్ధతులపై ఇది ఆధారపడి ఉంటుంది. మీ ఆదాయం తక్కువగా ఉంటే / పన్ను ఆదా చేసే ఎలాంటి పెట్టుబడి లేకపోతే, కొత్త పన్ను విధానం అతనికి ప్రయోజనకరంగా ఉంటుందని టాక్స్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. మీరు పన్ను ఆదా చేయడానికి ఖఖఈ, ఇఒ-ూ, ఔఖా లేదా ఇతర పథకాలలో పెట్టుబడి పెడితే, పాత పన్ను విధానాన్ని ఎంచుకోవడం సమంజసం. ఇందులో, పన్ను మినహాయింపుల ద్వారా ఎక్కువ ప్రయోజనాలు పొందుతారు.

# భారీ ఆధిక్యం దిశగా ఢిల్లీ

- కెప్టెన్ ఆయుష్ బదోని కీలక ఇన్నింగ్స్
- దారుణంగా విఫలమైన విరాట్ కోహ్లీ



ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీ 2024-25లో భాగంగా రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 96 ఓవర్లలో 7 వికెట్లకు 334 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌తో దేశవాళీ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(15 బంతుల్లో 6) దారుణంగా విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ బదోని(77 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 99) జట్టును ఆదుకున్నాడు. తృటిలో శతకాన్ని చేజార్చుకున్నా.. టీ20 తరహా బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతనికి తోడుగా సుమిత్ మథుర్(189 బంతుల్లో 7 ఫోర్లతో 78 బ్యాటింగ్) రాణించాడు. లోయరార్డర్ బ్యాటర్ ప్రణవ్ రాజ్‌వంశీ(90 బంతుల్లో 7 ఫోర్లతో 39) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సుమిత్ మథుర్‌తో పాటు సిద్దాంత్ శర్మ(15 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం ఢిల్లీ ఆధిక్యం 93 పరుగులకు చేరింది. సౌరాష్ట్ర బౌలర్లలో హిమాన్ను సంగ్వాన్, కునాల్ యాదవ్ రెండేసి వికెట్లు తీయగా.. రాహుల్ శర్మ, అయాన్ చౌదరి, కర్ణ్ శర్మ తలో వికెట్ తీసారు. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లంతా తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ అల్టిమేటం జారీ చేయడంతో 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విరాట్ కోహ్లీ రంజీ ట్రోఫీ బరిలోకి దిగాడు. కానీ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. 15 బంతుల్లో 6 పరుగులే చేసి వెనుదిరిగాడు.హిమాన్ను సంగ్వాన్ వేసిన అద్భుతమైన ఇన్‌స్వింగర్‌ను కోహ్లీ కవర్ డ్రైవ్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బంతిని అంచనా వేయడంలో విఫలమై మూల్యం చెల్లించుకున్నాడు. బ్యాట్‌ను మిస్సైన బంతి.. ప్యాడ్ గ్యాప్ నుంచి దూసుకెళ్లి ఆఫ్ సైడ్ వికెట్‌ను లేపేసింది. ఈ డెలివరీకి కోహ్లీ బిత్తరపోయాడు. నిరాశగా పెవిలియన్ చేరాడు. కోహ్లీ కోసం స్టేడియానికి పోటెత్తిన అభిమానులు.. అతని వైఫల్యంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కోహ్లీ విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ బదోనీ, సుమిత్ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 133 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం ఢిల్లీకి ఆధిక్యాన్ని అందించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రైల్వేస్ 241 పరుగులకు ఆలౌటైంది. ఉపేంద్ర యాదవ్(177 బంతుల్లో 10 ఫోర్లతో 95) శతకం చేజార్చుకోగా.. కర్ణ్ శర్మ(105 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఢిల్లీ బౌలర్లలో నవ్‌దీప్ సైనీ, సుమిత్ మూడేసి వికెట్లు తీయగా.. సిద్దాంత్, మనీ గ్రేవల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.



## టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు

# టీమిండియా

- ఇంగ్లండ్ తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓటమి

అమ్మాయిలు అదరగొట్టారు. మలేషియా వేదికగా జరుగుతోన్నఐసీసీ అండర్ -19 మహిళల టీ20 ప్రపంచకప్ లో భారత జట్టు ఫైనల్ కు దూసుకెళ్లింది. శుక్రవారం (జనవరి 31) ఇంగ్లండ్ తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కాగా ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. ఇక ఆదివారం (ఫిబ్రవరి 02) జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత జట్టు దక్షిణాఫ్రికాతో అమీ తుమీ తేల్చుకోనుంది. ఇక సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఈ నిర్ణయం విఫలమైందనే చెప్పాలి. ఎందుకంటే ఇంగ్లండ్‌ను భారత్ 113 పరుగులకే పరిమితం చేసింది. దేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ మినహా మరే ఇంగ్లండ్ బ్యాటర్లు రాణించలేకపోయారు. టీమిండియా బౌలర్లు ఆద్యంతం కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 113 పరుగులు మాత్రమే చేసింది . సెమీ ఫైనల్‌లో పరుణికా సిసోడియా తన సత్తా చాటింది. ఇంగ్లండ్ బ్యాటర్లకు మూకుతాడు వేయడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్ లో 4 ఓవర్లలో 21 పరుగులు ఇచ్చి 3 వికెట్లను తీసింది పరుణికా. ఆ తర్వాత ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన చేస్తోన్న వైష్ణవి శర్మ కూడా ఇంగ్లండ్ వెన్ను విరిచింది. 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. ఆయుషి శుక్లా 2 వికెట్లు పడగొట్టింది. ఇక 114 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష 29 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 35 పరుగులు చేసి ఔటైంది. గొంగడి కమలినితో కలిసి 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మరోవైపు బ్యాటింగ్‌లో జి కమలిని రాణించింది. ఆమె 50 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో అజేయంగా 56 పరుగులు చేసింది ఆ తర్వాత మిగిలిన పనిని కమలిని, సానికా షెల్కే విజయం సాధించారు. మొత్తానికి భారత్ 15 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి భారత్ టార్గెట్ ను అందుకుంది. తద్వారా భారత్ వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరింది. ఫైనల్‌లో భారత్ దక్షిణాఫ్రికాతో తలపడనుంది.



## శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా

# విధ్వంసకర బ్యాటింగ్





- 182 పరుగులు చేసిన టీమిండియా

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో మ్యాచ్‌లో టీమిండియా 182 పరుగుల పోరాడే లక్ష్యాన్ని నమోదు చేసింది. శివమ్ దూబే(34 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53), హార్దిక్ పాండ్యా(30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 181 పరుగులు చేసింది. రింకూ సింగ్(26 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 30), అభిషేక్ శర్మ(19 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 29)పర్వాలేదనిపించారు. 79 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును 87 పరుగుల భాగస్వామ్యంతో హార్దిక్, శివమ్ దూబే ఆదుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో సకీబ్ మహమూద్(3/35) మూడు వికెట్లు తీయగా.. జేమీ ఓవర్టన్(2/32) రెండు వికెట్లు పడగొట్టారు. బ్రైడన్ కార్స్, ఆదిల్ రషీద్ తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు రెండో ఓవర్‌లోనే బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్ నయా పేసర్ సకీబ్ మహమూద్ ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి కోలుకోలేని దెబ్బతీసాడు. వరుసగా సంజూ శాంసన్(1), తిలక్ వర్మ(0)లను పెవిలియన్ చేర్చిన మహమూద్.. ఆఖరి బంతికి సూర్యకుమార్ యాదవ్(0)ను క్యాచ్ ఔట్ చేశాడు. దాంతో భారత్ 12 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. మరోసారి షార్ట్ పిచ్ బాల్‌ను పుల్ షాట్ ఆడబోయి సంజూ శాంసన్ వికెట్ పారేసుకున్నాడు. తిలక్ వర్మ, సూర్య అనవసర షాట్లతో క్యాచ్ ఔటయ్యారు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన రింకూ సింగ్, అభిషేక్ శర్మ జట్టును నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఆడపా దడపా బౌండరీలు బాదడంతో పవర్ ప్లేలో టీమిండియా 47 పరుగులు చేసింది. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని ఆదిల్ రషీద్ విడదీసాడు. అభిషేక్ శర్మను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో 4వ వికెట్‌కు నమోదైన 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి శివమ్ దూబే రాగా.. రింకూ సింగ్ ఆచితూచి ఆడాడు. అయితే రింకూ సింగ్‌ను బ్రైడన్ కార్స్ పెవిలియన్ చేర్చాడు. దాంతో 79 పరుగులకే భారత్ 5 వికెట్లు కోల్పోయింది. బ్యాటింగ్‌కు వచ్చిన హార్దిక్ పాండ్యా వరుస బౌండరీలతో దూకుడుగా ఆడాడు. శివమ్ దూబే కూడా భారీ సిక్సర్లతో విరుచుకుపడటంతో స్కోర్ బోర్డు పరుగెత్తింది. ఇద్దరూ పోటాపడి బౌండరీలు బాదారు. జేమీ ఓవర్టన్ వేసిన 18వ ఓవర్‌లో భారీ సిక్స్ బాదిన హార్దిక్ పాండ్యా 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ధాటిగా ఆడే క్రమంలో అదే ఓవర్‌లో వెనుదిరిగాడు. దాంతో 6వ వికెట్‌కు నమోదైన 87 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ మరుసటి ఓవర్‌లో వరుసగా రెండు బౌండరీలు బాదిన శివమ్ దూబే..31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అక్షర్ పటేల్(2) ఔటవ్వగా.. అర్ష్‌దీప్ సింగ్ రనౌటయ్యాడు. క్విక్ డబుల్ తీసే ప్రయత్నంలో శివమ్ దూబే కూడా రనౌటవ్వడంతో టీమిండియా 181 పరుగులకే పరిమితమైంది. ఆఖరి ఓవర్‌లో 3 పరుగులు మాత్రమే వచ్చాయి. కాగా నాలుగో మ్యాచ్‌లో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగుతోంది. స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ తుది జట్టులో చోటు కోల్పోయారు. వీరి స్థానాల్లో అర్ష్‌దీప్ సింగ్, రింకూ సింగ్, శివమ్ దూబే బరిలోకి దిగుతున్నారని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. పిచ్ కండిషన్స్, టీమ్ కాంబినేషన్‌లో భాగంగానే ఈ మార్పులు చేశామని స్పష్టం చేశాడు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్.. బౌలింగ్ ఎంచుకుంది. తేమ ప్రభావం ఉంటుందనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. ఇప్పటికే ఈ సిరీస్‌లో మంచి వాతావరణం నెలకొంది. సిరీస్ రసవత్తరంగా సాగుతోంది. గత మ్యాచ్ ప్రదర్శన పట్ల సంతోషంగా ఉన్నాం. మా తప్పిదాలను మేం సరిచేసుకున్నాం. ఆ మ్యాచ్ గెలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. డ్యూ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఈ వికెట్‌పై ఎంతో స్కోర్ డిఫెండ్ చేయవచ్చని చెప్పలేం. తేమ వస్తుందా? రాదా? అనేదానిపై కూడా క్లారిటీ లేదు. రెండు మార్పులతో బరిలోకి దిగుతున్నాం. మార్క్ వుడ్ స్థానంలో మహమూద్, స్మిత్ ప్లేస్‌లో బెతెల్ తుది జట్టులోకి వచ్చాడు.'అని బట్లర్ తెలిపాడు. మరోవైపు ముందుగా బ్యాటింగ్ చేసే సవాల్‌ను స్వీకరిస్తున్నానని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'మా బేసిక్స్ కట్టుబడి ఆడుతాం. గత మ్యాచ్‌లో మేం ఓటమిపాలయ్యాం. ఈ మ్యాచ్‌లో మా ఆట తీరుతో ప్రేక్షకులను అలరిస్తామనుకుంటున్నాం. పిచ్ కాస్త పొడిగా ఉంది. స్కోర్ బోర్డుపై భారీ లక్ష్యం నమోదు చేస్తేనే డిఫెండ్ చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. మూడు మార్పులతో బరిలోకి దిగుతున్నాం. మహమ్మద్ షమీ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ జట్టులోకి వచ్చాడు. వెన్ను నొప్పి నుంచి కోలుకోవడంతో రింకూ సింగ్ బరిలోకి దిగుతున్నాడు. జురెల్ బెంచ్‌కే పరిమితమవుతాడు. సుందర్ స్థానంలో శివమ్ దూబే ఆడుతున్నాడు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లను టీమిండియా గెలవగా.. మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించింది. దాంతో ఇరు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారింది. తుది జట్లు:భారత్: సంజూ శాంసన్(కీపర్), అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తీ.ఇంగ్లండ్: ఫిలిప్ సాల్ట్(కీపర్),చ బెన్ డక్కెట్, జోస్ బట్లర్(కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్ స్టోన్, జాకోబ్ బెతెల్, జామీ ఓవర్టన్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, సకీబ్ మహముద్.

# సచిన ఖాతాలో మరో ఘనత

- టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గతంలో ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నాడు. భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న తో పాటు అర్జున్ అవార్డు, ఖేల్ రత్న, పద్మశ్రీ, పద్మ విభూషణ్, మహారాష్ట్ర భూషణ్ తదితర పురస్కారాలు సచిన్ కీర్తి కిరీటంలో చేరాయి. అలాగే, ఐసీసీ, బీసీసీఐ కూడా సచిన్‌ను పలు క్రీడా అవార్డులతో సత్కరించాయి. ఇప్పుడు మరో గొప్ప గౌరవాన్ని అందుకోనున్నాడు సచిన్. శనివారం (ఫిబ్రవరి 1న) అంటే రేపు జరిగే బీసీసీఐ వార్షిక అవార్డు వేడుకలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనున్నట్లు సమాచారం. ముంబైలోని ప్రధాన కార్యాలయంలో జరగనున్న ఈ అవార్డు వేడుకలో బీసీసీఐ సచిన్ టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనుంది. గతేడాది జరిగిన వార్షిక అవార్డు వేడుకలో రవిశాస్త్రి, మాజీ వెటరన్ వికెట్ కీపర్ ఫరూక్ ఇంజనీర్ కల్నల్ %జఖ% నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు. సచిన్ భారత్ తరఫున రికార్డు స్థాయిలో 200 టెస్టులు, 463 %ాణ×%లు ఆడాడు. అంటే మొత్తం 664 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో టెస్టుల్లో 15921 పరుగులు, వన్డేల్లో 18426 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీల రికార్డు కూడా సచిన్ పేరిట ఉంది. ఈక్రమంలోనే బీసీసీఐ సచిన్ ను కల్నల్ %జఖ% నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు తో సత్కరించేందుకు సిద్ధమైంది. సికే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు విషయానికి వస్తే.. సచిన్ కంటే ముందు భారత క్రికెట్‌లోని కొందరు మాత్రమే ఈ గౌరవాన్ని అందుకున్నారు. చివరిసారి అంటే 2023లో టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రికి ఈ అవార్డు లభించింది. అతని కంటే ముందు లాలా అమర్‌నాథ్, సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే, కెఎన్ ప్రభు, హేము అధికారి, సుభాష్ గుప్తే, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ కూడా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకు న్నారు. వీరితో పాటు సునీల్ గవాస్కర్, బిబి నింబాల్క ర్, చందు బోర్డే, బిషన్ సింగ్ బేడి, ఎ వెంకట రాఘవన్, ఇఎఎస్ ప్రసన్న, బిఎస్ చంద్రశేఖర్, మొహి ందర్ అమర్‌నాథ్, సలీం దురానీ, అజిత్ వాడేకర్, కపిల్ దేవ్, దిలీప్ వెంగ్‌సర్కర్, సయ్యద్ కిర్మాణి, పద్మాకర్ గోయల్, రాజిందర్ గోయల్ కె. ఫరూక్ ఇంజనీర్‌కు సికె నాయుడు అవార్డు లభించింది.

# సుష్మాస్వరాజ్ కూతురిని కలిసిన తండేల్ టీం



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్. చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా బన్నీవాసు అండ్ తండేల్ టీం దివంగత మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్‌ను కలిసింది. ఇంతకీ వీరంతా ఎందుకు కలిశారో తెలుసా..? 2017–2018 కాలంలో పాకిస్థానీ జైళ్లలో చిక్కుకుపోయిన మత్స్యకారులను వెనక్కి తీసుకురావడంలో మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కీలక పాత్ర పోషించారని తెలిసిందే. సుష్మా స్వరాజ్ చిరస్మరణీయ సేవలను గుర్తు చేసుకుంటూ తండేల్ టైటిల్ కార్డ్స్‌లో ఆమె పేరును షేర్ చేసేందుకు అనుమతిచ్చిన బన్సూరి స్వరాజ్‌కు ధన్యవాదాలు తెలియజేసింది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ప్రియాంక చోప్రాకు టాప్ రెమ్యునరేషన్



బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.

# కొత్త స్క్రిప్ట్ రెడీగా ఉంది : కమల్‌హాసన్ ట్వీట్



కమల్ హాసన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి థగ్ లైఫ్. మణిరత్నం డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో కమల్ హాసన్‌ను ఓ రిపోర్టర్ మీ నెక్ట్స్ ప్రాజెక్ట్ విక్రమ్ 2 గురించి చెప్పాలని అడిగాడు. అయితే విక్రమ్ 2పై కామెంట్ చేయకుండా.. నేను మరొక స్క్రిప్ట్ సిద్ధం చేశానన్నాడు కమల్ హాసన్. అంతేకాదు ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి కూడా వెళ్తుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. మరి కమల్ హాసన్ ఎలాంటి కథ రెడీ చేశాడు.. ఇంతకీ ఈ మూవీని స్వయంగా నటిస్తూ.. కమల్ హాసనే డైరెక్ట్ చేస్తాడా..? వేరే వారికి దర్శకత్వ బాధ్యతలు అప్పగిస్తాడా..? అనేది మాత్రం సస్పెన్స్ నెలకొంది. థగ్‌లైఫ్ చిత్రంలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీని కమల్ హాసన్–ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్–ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# కలెక్టర్ కాబోయి యాక్టర్ అయింది



డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామేత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు.. రాశి ఖన్నా.అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే...రాశి ఖన్నా 1990 నవంబరు 30న న్యూఢిల్లీలో జన్మించారు. రాశి ఖన్నా మొదటి నుంచి కూడా బ్రిలియంట్ స్టూడెంట్.స్కూల్లో , కాలేజీలో టాపర్. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాశి ఖన్నా,తొలుత ఉద్యోగం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనింగ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం , హిందీ సినిమాలలో నటించారు.ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియమైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. 'జోరు','జిల్','బెంగాల్ టైగర్', 'శివం', 'సుప్రీం', 'హైపర్', 'జై లవ కుశ', , 'టచ్ చేసి చూడు', 'తొలిప్రేమ', 'శ్రీనివాస కళ్యాణం' తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది.రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోంది. తెలుగులో పద్దతి కనిపించే రాశి ఖన్నా..బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చిపోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.

# ప్రముఖ నిర్మాత మృతి

ప్రముఖ నిర్మాత మృతితో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ నిర్మాత ఎవరంటే.. అల్లరి నరేష్‌తో 'మడత కాజా', 'సంఘర్షణ' వంటి చిత్రాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్ (54) శుక్రవారం ఉదయం మృతిచెందారు. సినిమాలపై ఇష్టంతో ఓ వైపు కనస్ట్రక్షన్ రంగంలో బిజీగా ఉంటూనే మరోవైపు సినిమాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్. త్వరలో మరో చిత్ర నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్న సమయంలోనే ఆయన అకాల మరణం ఇండస్ట్రీని విషాదంలోకి నెట్టివేసింది. గత కొంతకాలంగా ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఎఐజి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న వేదరాజు.. త్వరలోనే కోలుకుని క్షేమంగా తిరిగి వస్తారని ఆయన సన్నిహితులు, కుటుంబ సభ్యులు భావిస్తున్న తరుణంలో.. సడెన్‌గా ఇలా జరగటం వారందరిలో విషాదాన్ని నింపింది. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. అంత్య క్రియలు శుక్రవారమే జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. నిర్మాత వేదరాజు టింబర్ మృతికి టాలీవుడ్ ఇండస్ట్రీ నివాళులు అర్పిస్తూ.. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నారు.



# భారీ అంచనాలను పెంచుతున్న వీడి-12



లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్–శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656